SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 248 ఎడిటర్ : విక్రం కుమార్ శనివారం 17, మే 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5

### భారత జలాల్లో

## చైనా గూఢచర్య నౌక!

- పాకిస్థాన్ కోసమే రంగంలోకి దింపిన డ్రాగన్

**మే 16, సమయం న్యూస్,** ఢిల్లీ: చైనాకు పాకిస్థాన్ మీద ఉన్న అనురాగం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్‌లో ఆ దేశానికి క్షిపణులు, విమానాలు, ఆయుధాలు సరఫరా చేసింది. అంతేకాదు.. పాకిస్థాన్‌కు తాము అండగా ఉంటామని బహిరంగంగా ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ దాదాపుగా

తరువాయి 2లో






### 23 నిమిషాల్లో పాక్‌కు

## చుక్కలు చూపించాం...

- మన శక్తిని అంగీకరించిన దాయాది దేశం
- గుజరాత్‌లో రాజ్‌నాథ్ సింగ్

**మే 16, సమయం న్యూస్, భుజ్:** పాకిస్థాన్‌తో సైనిక ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన వేళ రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం గుజరాత్‌లోని భుజ్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో సైనికులపై ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచి పెట్టేసిందన్నారు. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు.

* **మసూద్ అజార్‌కు పాక్ రూ.14 కోట్ల పరిహారం**

తరువాయి 2లో

### హైదరాబాద్‌లో

## డేటా సిటీ...

- త్వరలో ఏర్పాటు చేయబోతున్నాం
- ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ లైన్లు వేయాలి
- జీహెచ్ఎంసీ పరిధిలో ప్రయోగాత్మకంగా స్మార్ట్‌పోల్స్ ఏర్పాటు
- 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు రాష్ట్ర విద్యుత్ డిమాండ్
- విద్యుత్ శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి



2లో

### కోపతాపాలు...

## మంచివి కావు...

- భారత్, పాక్ సంబంధాలపై ట్రంప్

**మే 16, సమయం న్యూస్,** వాషింగ్టన్: భారత్, పాక్ మధ్య కోపతాపాల స్థాయి మంచిది కాదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. రెండు దేశాల కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం నడపడం పెద్ద విజయమని అభివర్ణించారు. మధ్యవర్తిత్వం నడిపినట్లు ఆయన చెప్పడం గత వారంరోజుల్లో ఇది ఏడోసారి. గల్ఫ్‌లో నాలుగు రోజుల పర్యటన ముగించుకుని వాషింగ్టన్‌కు ప్రయాణమవుతున్న ఆయన శుక్రవారం ఎయిర్‌ఫోర్స్ వన్ విమానంలో విలేకరులతో ముచ్చటించారు. అల్ ఉదైద్ వైమానిక స్థావరంలో అమెరికా సైనిక సిబ్బందిని ఉద్దేశించి కూడా మాట్లాడారు. కాల్పుల విరమణ కొనసాగుతుందని ఆశిస్తున్నానని చెప్పారు. ‘‘నేనే చేశానని

తరువాయి 2లో





2లో

### రైతులు నష్టపోతే

## చూస్తూ ఊరుకోం...

- బర్లీ పొగాకు క్వింటాల్ రూ.12,500కు కొనాల్సిందే
- రైతులు పండించకపోతే కంపెనీలు మూతపడతాయని గుర్తుంచుకోండి
- వచ్చే పంటకాలానికి పొగాకుబోర్డు పర్యవేక్షణలో బైబ్యాక్ ఒప్పందాలు
- కోకో గింజలకు కిలోకు రూ.500 తగ్గకుండా చెల్లించాలి
- మిరప అమ్మిన రైతుల వివరాలు సేకరించండి
- వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు

## ఇందిరమ్మ ఇళ్లకు ‘ఏఐ’ కళ్లు




- పథకం అమలులో కీలక పాత్ర
- లబ్ధిదారుల ఎంపిక, బిల్లుల మంజూరులో అక్రమాలకు కృత్రిమ మేధతో అడ్డుకట్ట

**మే 16, సమయం న్యూస్,** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, బిల్లుల మంజూరులో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ) సాంకేతికత కీలక పాత్ర పోషిస్తోంది. ఇందిరమ్మ యాప్‌లో తప్పుడు సమాచారం నమోదు చేస్తే ఇట్టే పట్టేస్తోంది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి విడతలో 562 గ్రామాల పరిధిలో 70,122 ఇళ్లకు అనుమతులు ఇచ్చారు. ఇందులో 46,432 ఇళ్లకు మంజూరు పత్రాలు అందించారు. 17 వేల మంది ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించారు. వీటిలో 4,500 ఇళ్లకు పునాది పూర్తయినట్లు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. పునాది పూర్తయితే ప్రభుత్వం మొదటి దశలో భాగంగా లబ్ధిదారుడి

తరువాయి 2లో

## అందం.. ఆరోగ్యం.. ఆహ్లాదం



- ఏఐజీ ఆసుపత్రి సందర్శన.. రోగులకు పరామర్శ
- పాలమూరులో పిల్లలమర్రి, రామలింగేశ్వర ఆలయ దర్శనం
- నగర శివారులోని ఎకో టూరిజం పార్కులో మిస్‌వరల్డ్

**మే 16, సమయం న్యూస్,** హైదరాబాద్, మహబూబ్‌నగర్, రాయదుర్గం: ప్రపంచ సుందరి పోటీదారులు వైద్య పర్యాటకంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్

తరువాయి 2లో

### ఉగ్రవాదుల అంతమే..

## మన సంకల్పం...



- ‘బయోలంపీ వ్యాక్సిన్’ను అభివృద్ధి చేసిన భారత్ బయోటెక్ అనుబంధ సంస్థ బయోవెట్
- ‘ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు
- ‘ప్రపంచంలోనే తొలి దివా మార్కర్ వ్యాక్సిన్

**మే 16, సమయం న్యూస్, అమరావతి:** పాల ఉత్పత్తిని దెబ్బతీస్తూ.. పాడిపశువుల పాలిట మహమ్మారిగా తయారైన ముద్దచర్మ వ్యాధి (లంపీస్కిన్ డిసీజ్ ఎల్ఎస్‌డీ) నియంత్రణకు టీకా అందుబాటులోకి వచ్చింది. భారత్

తరువాయి 2లో

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుక.. మన పత్రిక తెలుగు దినపత్రిక



# ఇందిరమ్మ ఇళ్లకు 'ఏఐ' కళ్లు

(మొదటిపేజీ తరువాయి)

ఖాతాలో రూ.లక్ష జమ చేస్తుంది. మొదటి దశ బిల్లుల మంజూరులో భాగంగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన వివరాలను అధికారులు ఏఐ సాంకేతికతతో జల్లెడ పడుతున్నారు. ఇందిరమ్మ యాప్‌లో గుంతలు, పునాది, పిల్లర్లు, స్లాబు, గోడలు, ఇంటి స్వరూపం వంటి వాటి ఫొటోలను ముందే నమోదు చేశారు. దరఖాస్తుదారులకు సంబంధించిన 360 డిగ్రీల సమాచారమూ నిక్షిప్తమై ఉంటుంది. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుడి వివరాలు, పనుల పరిస్థితిపై యాప్‌లో వివరాలు నమోదు కాగానే ఏఐ వాటిని పరిశీలిస్తుంది. ఉండాల్సిన దానికన్నా భిన్నంగా కనిపిస్తే వెంటనే గుర్తిస్తుంది. దీని ఆధారంగా అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో విచారణ జరుపుతారు. ఇందులో అక్రమాలు తేలితే చర్యలు తీసుకుంటారు.

*** తప్పుడు ఫొటోల అప్‌లోడ్.. బిల్ కలెక్టర్‌పై వేటు**

ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో 18 ఇళ్ల నిర్మాణాల పునాదులు పూర్తయ్యాయంటూ బిల్లుల కోసం ఆన్‌లైన్‌లో వివరాలు, ఫొటోలు నమోదు చేశారు. అయితే, యాప్‌లో పొందుపర్చిన నమూనాలతో పోలిస్తే వివరాల్లో తేడా ఉన్నట్లు కృత్రిమ మేధ సాంకేతికత పేర్కొనడంతో అధికారులకు సందేహం కలిగింది. క్షేత్రస్థాయిలో పరిశీలించగా.. ఆ ఇళ్ల పునాది నిర్మాణాలు పూర్తి కాలేదని తేలింది. దీంతో ఆన్‌లైన్‌లో తప్పుడు ఫొటోలను అప్‌లోడ్ చేసిన బిల్ కలెక్టర్‌ను విధుల నుంచి తొలగించారు. రెండో విడతలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్ల మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. మే 10వ తేదీలోపు 4.50 లక్షల మంది లబ్ధిదారుల జాబితాను రూపొందించనున్నారు. అందులోనూ అక్రమాలకు తావులేకుండా ఏఐ సాంకేతికతను వినియోగించుకోనున్నారు. ఇప్పటికే 360 డిగ్రీల సమాచారంతో దరఖాస్తుదారుల వివరాలను యాప్‌లో నమోదు చేశారు. దరఖాస్తుదారుల్లో అనర్హులుంటే ఏఐ గుర్తిస్తుంది. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో సిబ్బంది, అధికారులు అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది.

# అందం.. ఆరోగ్యం.. ఆహ్లాదం

(మొదటిపేజీ తరువాయి)



(మొదటిపేజీ తరువాయి)

గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ(ఏఐజీ) ఆసుపత్రిని సందర్శించారు. అక్కడి రోగులతో ముచ్చటించి అత్యాధునిక వైద్య సేవలను పరిశీలించారు. మరో బృందం మహబూబ్‌నగర్‌లో విశాల పిల్లలమర్రి మహావృక్షాన్ని సందర్శించి సందడి చేసింది. నాలుగెకరాల్లో విస్తరించిన చెట్టుకొమ్మలు.. ఊడలను తిలకించి అబ్బురపడింది. మరికొందరు హైదరాబాద్ శివారు శంకర్‌పల్లిలోని ఎక్స్‌పీరియం ఎకో టూరిజం పార్కును తిలకించారు.

**రోగులతో మాటామంతీ..**

తెలంగాణలో వైద్య పర్యాటకం, ఆరోగ్య సంరక్షణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఆఫ్రికా, యూరప్, ఆసియా దేశాల అందగత్తెలు, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్మన్, సీఈవో జూలియా మోర్లీ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తూ బృందం ఏఐజీకి చేరుకుంది. వీరికి ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి సహా వైద్యులు, ఇతర సిబ్బంది స్వాగతం పలికారు. వీరిని రెండు గ్రూపులుగా చేసి ఆసుపత్రిలోని సౌకర్యాలను చూపించారు. ఆధునిక చికిత్సల గురించి వివరించారు. వారంతా చిన్నపిల్లలు, ఇతర వార్డుల్లో కలియదిరిగి రోగుల యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులకు బహుమతులు అందించారు. అనంతరం జరిగిన సమావేశంలో బతుకమ్మతో ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి సుందరీమణులను సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం భవిష్యత్తు ఆరోగ్య రంగం అంశంపై ప్రత్యేకంగా మాట్లాడారు. 'వైద్యులు ఇప్పటివరకు గుండె, మెదడు, మూత్రపిండాలు వంటి ప్రధాన అవయవాల ఆరోగ్యంపై ఎక్కువ దృష్టి సారించారు. మున్ముందు జీర్ణ వ్యవస్థ కేంద్ర బిందువుగా ఆవిష్కరణలు మరింత జరుగుతాయి. స్టూల్ క్యాప్సూల్స్ అందుబాటులోకి రానున్నాయి. వైద్య పర్యటనలకు హైదరాబాద్ గమ్యస్థానం' అని వివరించారు. క్రిస్టినా చొంగ్తూ మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో అమెరికా, ఐరోపాలకన్నా 50 నుంచి 70 శాతం తక్కువ ధరకు వైద్య సేవలు అందిస్తున్నాం. ఆరోగ్య మహిళ పథకం ద్వారా స్త్రీ ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది' అని పేర్కొన్నారు. విజయవాడ ఎం.జి.రోడ్డులోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్‌సర్కిల్ వరకు మూడు కిలోమీటర్లు.. వేలమందితో కలిసి తిరంగా యాత్రను శుక్రవారం చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. ఉగ్రవాద సమస్య ప్రపంచాన్నే పట్టి పీడిస్తోందన్నారు. 'ఉగ్రవాదంపై పోరాడుతున్న ఒకే ఒక్క దేశం భారత్. ఒకే ఒక్క నాయకుడు నరేంద్రమోదీ. భారతదళాల పరాక్రమాన్ని కీర్తిస్తూ.. మే 16 నుంచి 18 వరకు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ తిరంగా యాత్రలు చేపడుతున్నాం. ఈ ర్యాలీలకు ప్రజలే శ్రీకారం చుట్టారు. ఇదో ప్రజా ఉద్యమం. మన ఆడబిడ్డల కుంకుమ చెరిపేసిన వాళ్లపై ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకున్నాం. తీవ్రవాదులందరికీ ఇదో హెచ్చరిక. దేశంలోకి ఏ తీవ్రవాది అడుగుపెట్టినా వారికి అదే చివరి రోజు. ఉగ్రమూకలు ప్రపంచంలో ఏ మూల దాక్కున్నా వారిని అంతం చేయాలన్నదే మోదీ సంకల్పం. ఆయన సంకల్పానికి మనం సంపూర్ణ మద్దతు ఇద్దాం. జాతి పునర్నిర్మాణంలో అందరం భాగస్వాములం కావాలి' అని చంద్రబాబు పేర్కొన్నారు.

# వైభవంగా కొనసాగుతున్న సరస్వతి పుష్కరాలు



వరంగల్: సరస్వతి పుష్కరాల రెండో రోజైన శుక్రవారం ఉదయం నుంచే భక్తులు కాళేశ్వరంలోని త్రివేణి సంగమానికి పెద్దసంఖ్యలో తరలివచ్చి పుష్కర స్నానం ఆచరించారు. ఎండ, ఉక్కపోతను లెక్కచేయకుండా సుమారు కి.మీ. దూరం నదిలో నడిచి పుష్కర స్నానాలు చేస్తున్నారు. సాయంత్రం వేళ నది ఒడ్డున ఏర్పాటు చేసిన మహా హారతి క్రతువు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కాళేశ్వరం క్షేత్రంలో శ్రీ కాళేశ్వర, ముక్తేశ్వర స్వామి వార్ల దర్శనానికి గంటకు పైగా సమయం పడుతోంది. శుక్రవారం ఉదయం శ్రీ పీఠం వ్యవస్థాపకులు శ్రీ పరిపూర్ణానంద సరస్వతి పుష్కర స్నానం ఆచరించారు.

# 23 నిమిషాల్లో పాక్‌కు చుక్కలు చూపించాం

(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తుత సమయంలో పాకిస్థాన్‌కు సాయంపై ఐఎంఎఫ్ పునరాలోచించాలని ఈ సందర్భంగా రాజ్‌నాథ్ కోరారు. ఐఎంఎఫ్ ఆర్థిక సాయాన్ని ఉగ్రవాదానికి మౌలిక సదుపాయాలు సమకూర్చేందుకు ఉపయోగిస్తారని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్లు ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

**ఇది ట్రైలర్ మాత్రమే..**

భారత్ పాకిస్థాన్ కాల్పుల విరమణపై రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. ''అటువైపు నుంచి ఎలాంటి ఘర్షణలు తలెత్తకపోతే మంచిదే. కానీ కాల్పుల విమరణ ఉల్లంఘన జరిగితే వారికి కఠినమైన శిక్ష తప్పదు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదు. ఇప్పటివరకు జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే. సరైన సమయంలో పూర్తి సినిమా చూపిస్తాం'' అని వ్యాఖ్యానించారు.

# రైతులు నష్టపోతే చూస్తూ ఊరుకోం

అమరావతి: బర్లీ పొగాకును క్వింటాల్ రూ.12,500 చొప్పున కొనుగోలు చేయాలని..రైతుల ఇళ్లు, పొలాల దగ్గర ఎక్కడా నిల్వలు కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 'జీపీఐ, ఐటీసీ సంస్థలు తక్షణమే కొనుగోళ్లు చేపట్టాలి. రైతుల నుంచి 20 మిలియన్ కిలోలు కొనాలి. కంట్రోల్ రూమ్, వాట్సప్ ద్వారా వ్యవసాయశాఖ పర్యవేక్షించాలి. రెండు రోజులకోసారి వివరాలు నివేదించాలి' అని సీఎం సూచించారు. కోకో గింజలకు కిలోకు రూ.500 తగ్గకుండా మాండలీజ్ సంస్థ కొనుగోలు చేయాలని.. రైతులను దోపిడీ చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. తక్కువ ధరకు మిరప అమ్మి నష్టపోయిన రైతుల పేర్లను మార్కెట్ యార్డుల నుంచి సేకరించాలని కోరారు. ఉండవల్లి నివాసంలో శుక్రవారం ఆయన పొగాకు, కోకో, మిరప ధరల పతనం, కొనుగోళ్ల తీరుపై అధికారులు, వ్యాపారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా పొగాకు కొనుగోలులో జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన చంద్రబాబు..'రైతులు, పరిశ్రమలతోనూ స్నేహపూర్వకంగా ఉంటా. అలాగని రైతుకు అన్యాయం జరిగితే సహించేది లేదు. గిట్టుబాటు ధరలు వచ్చేలా వారిలో నమ్మకం కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ప్రభుత్వానికి చెడ్డపేరు రాకుండా చూడాలి' అని స్పష్టం చేశారు.

**పొగాకు బోర్డు విఫలం**

ధర పతనం కాకుండా చర్యలు తీసుకోవడంలో పొగాకు బోర్డు విఫలమైందని, జీపీఐ, ఐటీసీ తదితర సంస్థలతో సమన్వయం కొరవడిందని చంద్రబాబు మండిపడ్డారు. 'అధిక ధరలు ఆశ చూపి రైతులతో పొగాకు సాగు చేయిస్తున్న కంపెనీలు.. పంట చేతికి వచ్చేసరికి ధరలు తగ్గిస్తున్నాయి. కనీస మద్దతు ధర ఇవ్వకుండా సంక్షోభం సృష్టిస్తున్నాయి' అని ఆగ్రహం వెలిబుచ్చారు. 202425లో ఎఫ్‌సీవీ, బర్లీ రకాల పొగాకు కలిపి 1,90,456 హెక్టార్లలో సాగు చేశారని.. 450 మిలియన్ కిలోల ఉత్పత్తి వస్తుందని అధికారులు సీఎంకు వివరించారు. మిరప, మొక్కజొన్న, పత్తిలో నష్టాల కారణంగా రైతులు పొగాకు సాగు వైపు మొగ్గు చూపిస్తున్నారని.. బాపట్ల, ప్రకాశం, నంద్యాల, గుంటూరు జిల్లాల్లో సాగు అధికంగా ఉందని చెప్పారు. ఇప్పటికే 15 మిలియన్ కిలోల బర్లీ పొగాకును కంపెనీలు కొన్నాయని..గోదాముల కొరత, నిధుల సమస్య ఉందని వ్యాపారులు ముఖ్యమంత్రికి వివరించారు. కూలీల సమస్య వల్ల గ్రేడింగ్, ప్రాసెసింగ్ ఆలస్యమవుతోందని పేర్కొన్నారు.

**పొగాకు బోర్డు పర్యవేక్షణలో బైబ్యాక్ ఒప్పందం**

వచ్చే పంటకాలంలో బర్లీ పొగాకు సాగును నియంత్రించేలా.. జూన్ నుంచి సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. 'కంపెనీలు రైతులతో బైబ్యాక్ ఒప్పందం చేసుకోవాలి. పొగాకు బోర్డు దీన్ని పర్యవేక్షించాలి. అంతర్జాతీయ డిమాండు, సరఫరాకు అనుగుణంగా ధర నిర్ణయించి రైతులకు లాభాలు వచ్చేలా చూడాలి. ఒప్పందానికి అనుగుణంగా కొనుగోలు చేసేలా చూడాలి' అని నిర్దేశించారు. 'గిట్టుబాటు ధర లేకపోతే రైతులు పూర్తిగా పొగాకు సాగు మానేస్తారు. అప్పుడు కంపెనీలన్నీ మూతపడతాయి' అని సీఎం హెచ్చరించారు. పొగాకు నుంచి ఇతర పంటలకు మళ్లేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

**ఆయిల్‌పామ్ తరహాలో కోకోకు ప్రత్యేక విధానం**

రాష్ట్రంలో ఆయిల్ పామ్ తరహాలోనే కోకోకు కూడా ప్రత్యేక విధానం రూపొందించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కోకో సాగు నుంచి పంట విలువ పెంపు వరకు మాండలీజ్ సంస్థ ద్వారా ప్రణాళికలు రూపొందించాలని.. రైతుల దగ్గర చివరి గింజ వరకు కొనుగోలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. 'అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కోకో గింజల నాణ్యత మెరుగుపరిచేలా రైతుల్లో అవగాహన కల్పించాలి. ప్రభుత్వం కూడా ఇందుకు మద్దతిస్తుంది' అని చంద్రబాబు చెప్పారు. 'రాష్ట్రంలో ఈ ఏడాది 12వేల టన్నుల కోకో దిగుబడి వచ్చింది. ఇప్పటికే అధిక మొత్తంలో కొనుగోళ్లు పూర్తయ్యాయి. గతేడాది అత్యధిక ధర చెల్లించారు. ఈ ఏడాది తగ్గించారు. దీంతో రైతుల్లో ఆందోళన మొదలైంది' అని అధికారులు సీఎంకు వివరించారు. కోకో రైతుల వద్ద మిగిలిన 2వేల టన్నులు కూడా కొనుగోలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు.

**మిరప రైతుల పేర్లతో జాబితా**

మార్కెట్ కమిటీల్లో మిరప విక్రయించిన రైతుల పేర్లతో జాబితా సిద్ధం చేయాలని.. అందులో దళారుల పేర్లను తొలగించాలని సీఎం స్పష్టం చేశారు. రైతులు ఎంతమేర నష్టపోయారనే విషయమై అధ్యయనం చేయాలని సూచించారు. మిరపలో పురుగుమందుల వినియోగం తగ్గించేలా..ఎగుమతులకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించేలా రైతులకు శిక్షణ ఇవ్వాలని కోరారు.

# హైదరాబాద్‌లో డేటా సిటీ

హైదరాబాద్: ''గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో పెరిగినా ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన సరఫరాతో తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది. నిరుటితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ ఈ ఏడాది 9.8% అదనంగా పెరిగింది. రోజూవారీ గరిష్ఠ డిమాండు ఈ ఏడాది మార్చిలో అత్యధికంగా 17,162 మెగావాట్లకు చేరింది. రాష్ట్ర రోజువారీ విద్యుత్ డిమాండు 202526లో 18,138 మెగావాట్లకు, 203435 నాటికి 31,808 మెగావాట్లకు పెరుగుతుంది. అందుకు అనుగుణంగా ఇప్పుడే ప్రణాళికలు సిద్ధం చేయాలి'' అని విద్యుత్ సంస్థలను ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఆదేశించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో శుక్రవారం విద్యుత్‌శాఖపై ఆయన సమీక్షించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, డిస్కంల సీఎండీలు కృష్ణభాస్కర్, ముషారఫ్, రెడ్కో ఎండీ అనిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ''గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. త్వరలో నగరంలో డేటాసిటీ ఏర్పాటు చేయబోతున్నాం. పెరుగుతున్న ఈ అవసరాలకు అనుగుణంగా విద్యుత్తు ఉత్పత్తిని పెంచుకోవాలి. ఫ్యూచర్ సిటీలో ఎక్కడా విద్యుత్ టవర్లు, స్తంభాలు, తీగలు బహిరంగంగా కనిపించొద్దు. పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు వేయాలి. ఇప్పటికే ఉన్న హైటెన్షన్ లైన్లను సైతం తరలించాలి. జీహెచ్ఎంసీ పరిధిలో సచివాలయం, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా స్మార్ట్ కరెంటు స్తంభాలను ఏర్పాటు చేయాలి. ఓఆర్ఆర్ పొడవునా సౌరవిద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక రూపొందించాలి. జీహెచ్ఎంసీ పరిధిలోని ఫుట్‌పాత్‌లు, నాలాలపైనా సౌరవిద్యుత్ ఉత్పత్తికి ఉన్న అవకాశాలను పరిశీలించాలి.

**హరిత ఇంధనం, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి**

రాష్ట్రానికి వెల్లువెత్తుతున్న పెట్టుబడుల ఆలంబనగా తెలంగాణలో జరగబోయే పారిశ్రామిక అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తు విద్యుత్ సరఫరా ప్రణాళికను తయారు చేసుకోవాలి. పరిశ్రమలతోపాటు జీసీసీలు, మెట్రో రైళ్లు, విద్యుత్ వాహనాలకు అదనంగా జరిగే వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని రోడ్‌మ్యాప్ సిద్ధం చేసుకోవాలి. డిమాండ్‌కు అనుగుణంగా సబ్‌స్టేషన్ల సామర్థ్యం పెంచుతూ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రాజెక్టులతో వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతుంది. అందుకనుగుణంగా మూడేళ్ల విద్యుత్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. హరిత ఇంధన ఉత్పత్తి, వినియోగం, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలి. రిజర్వాయర్లు, చెరువులపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుదుత్పత్తికి ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. క్లీన్‌అండ్‌గ్రీన్ ఎనర్జీ పాలసీ అమలుపై దృష్టి సారించాలి. విద్యుదుత్పత్తిలో దిగ్గజ సంస్థలకు అవకాశం ఇవ్వాలి. ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకు నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్‌షిప్‌లకు కావాల్సిన విద్యుత్‌పై హెచ్ఎండీఏ, విద్యుత్ సంస్థలు సమన్వయంతో పనిచేయాలి'' అని ఆదేశించారు.

# కోపతాపాలు... మంచివి కావు...

(మొదటిపేజీ తరువాయి)

చెప్పుకోవాలనుకోవడం లేదు. కానీ భారత్, పాకిస్థాన్ మధ్య గతవారం తలెత్తిన సమస్య తీవ్రతరం కాకుండా సద్దుమణగడానికి సాయం చేశాను. ఎన్నేళ్లు ఈ సమస్యపై పోరాటం చేస్తారు? నేను ఏ సమస్యనైనా పరిష్కరించగలను. వారిని కలిపి ఆ సమస్యను పరిష్కరిస్తాను'' అని అన్నారు.

**త్వరలో పుతిన్‌తో ముఖాముఖి: ట్రంప్**

అబుధాబి: వీలైనంత త్వరగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశమవుతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపాలని గత కొంతకాలంగా ట్రంప్ ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడి చొరవతోనే తుర్కియేలో ఉక్రెయిన్‌రష్యా మధ్య శుక్రవారం చర్చలు ప్రారంభమయ్యాయి. పుతిన్ ఈ చర్చలకు హాజరుకాకపోవడం చర్చనీయాంశమైంది. జెలెన్‌స్కీ తన బృందంతో తుర్కియేకు చేరుకున్నారు. ట్రంప్ తన నాలుగు రోజుల పశ్చిమాసియా పర్యటనను ముగించుకున్నారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. పుతిన్‌తో నేరుగా చర్చలు జరపాలన్న ఆసక్తిని ట్రంప్ వ్యక్తం చేశారు. తన కుమార్తె టిఫానీకు బాబు పుట్టాడని ట్రంప్ తెలిపారు. ''నా అందమైన మనవడిని చూడాలని అనుకుంటున్నా'' అని చెప్పారు. ఇరాన్‌తో జరుగుతున్న అణుచర్చలపైనా ట్రంప్ స్పందించారు. తమ ప్రతిపాదనను టెహ్రాన్‌కు పంపామని.. దీనిపై ఆ దేశం త్వరగా తేల్చుకోవాలని అన్నారు. ''తొందరగా వారు మా ప్రతిపాదనపై స్పందించాలి.. లేకపోతే చెడు జరిగే అవకాశముంది'' అని అన్నారు. నాలుగు రోజుల పశ్చిమాసియా పర్యటనలో ట్రంప్ ఎక్కువగా వ్యాపార లావాదేవీలకే పరిమితమయ్యారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)తో 1.4 ట్రిలియన్ డాలర్లు, సౌదీ అరేబియాతో 600 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఖతార్‌తో బోయింగ్ సంస్థ 96 బిలియన్ డాలర్ల విలువైన ఒప్పందం కుదుర్చుకుంది.

# భారత జలాల్లో చైనా గూఢచర్య నౌక!

(మొదటిపేజీ తరువాయి)

ముగిసినా.. పాకిస్థాన్‌కు సాయం చేయడం మాత్రం డ్రాగన్ ఆపడంలేదు. తాజాగా ఓ గూఢచర్య నౌకను భారత సముద్ర జలాల్లోకి పంపింది. దాని పేరు 'డా యాంగ్ యి హౌ'. పేరుకు ఇది పరిశోధక నౌక అయినా దీని ప్రధాన పని భారత నౌకలు, జలాంతర్గాముల కదలికలను గుర్తించడమేనని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ నౌకలోని అత్యంత ఆధునిక నిఘా పరికరాలు ఉన్నాయని సమాచారం. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రంలో ఉత్తరం వైపు మన నౌకాదళం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉంది. ఐఎన్ఎస్ విక్రాంత్, బ్రహ్మోస్ క్షిపణులతో కూడిన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను మోహరించింది. వీటి కదలికలను గమనించేందుకు ఈ గూఢచర్య నౌకను చైనా రంగంలోకి దింపిందని భారత వర్గాలు పేర్కొంటున్నాయి.

**ఎందుకీ నౌకతో ప్రమాదమంటే..**

- ఈ నౌక సేకరించే సమాచారం పాకిస్థాన్‌లోని చైనా స్థావరాలైన గ్వాదర్, జివానీ రేవులకు ఉపయోగపడుతుంది.
- భారత జలాంతార్గాముల మార్గాలకు సంబంధించిన మ్యాపులను తయారుచేయడానికి దీన్ని వినియోగించొచ్చు.
- భారత నౌకాదళ యూనిట్ల మధ్య జరిగే సమాచారాన్ని సేకరించొచ్చు. దీనివల్ల భారత నౌకాదళం అనుసరించే ప్రొటోకాల్స్, విపత్తు స్పందన అంశాల గురించి తెలుసుకొనే అవకాశం ఉంటుంది
- కరాచీ, గ్వాదర్ పోర్టులకు వ్యతిరేకంగా భారత్ తీసుకొనే చర్యలను కూడా ఇది ట్రాక్ చేయొచ్చు

పరిశోధక నౌకల పేరుతో చైనా గూఢచర్యానికి పాల్పడటం కొత్త కాదు. ఇది డ్రాగన్‌కు వెన్నతో పెట్టిన విద్య. గతంలో మన నౌకల కదలికలను గమనించేందుకు శ్రీలంక, మారిషస్‌లో పరిశోధక నౌకలను మోహరించిన చరిత్ర చైనాకు ఉంది. 2024లో యువాన్ వాంగ్ 6 వంటి నౌకలను మోహరించింది. ఈ ప్రాంతంలో భారత ఆధిపత్యాన్ని సవాలు చేసే లక్ష్యంగానే ఈ చర్యలు ఉన్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది.

# జిల్లాలో విద్యాభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలి

* దిశా సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్




సిద్దిపేట, మే 16: జిల్లాలో విద్యాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సామాజిక బాధ్యతగా కృషి చేయాలని రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి లోని సమావేశ మందిరంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన దిశా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వివిధ శాఖలలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలవుతున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రగతి పై సమీక్షించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యాభివృద్ధి అనేది ఒక సామాజిక బాధ్యత అని కేంద్ర,, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నాయని ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఒక సామాజిక బాధ్యతగా తీసుకొని జిల్లాల విద్యాభివృద్ధి కృషి చేయాలన్నారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలతో ప్రజలు అధికంగా లబ్ధి పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కోట్ల రూపాయలు వెచ్చించి నిర్మించిన క్యాటిల్ షెడ్స్ ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. ఎంపీ లాడ్స్ నుండి మంజూరు చేయించిన 44 పనులు త్వరగా పూర్తిచేసి వివరాలు అందించాలన్నారు. అలాగే 16, 17 వ లోక్ సభల ఎంపీ నిధుల ద్వారా మంజూరై పూర్తికాని పనులు, నిధుల వివరాలను అందించాలన్నారు. తొగుట మండలంలో ఇరిగేషన్ కాలువల తవ్వకం వలన వచ్చిన మట్టి మరియు రాళ్ళను ప్రజల ఉపయోగం కోసం కొంత రుసుముతో ఇవ్వాలన్నారు. ఎన్సాన్ పల్లిలో రైతులకు, వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా జాతీయ రహదారి 765 డిజి పై 5 వెంటల్స్ తో ఫ్లై ఓవర్ నిర్మిస్తున్నామని, అలాగే లైబ్రరీ నుండి రంగదాంపల్లి చివరి వరకు పిల్లర్స్ తో కూడిన ఫ్లై ఓవర్ నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. అలాగే సూర్యపేట సిరిసిల్ల రహదారిని దుద్దెడ నుండి రాజీవ్ రహదారి వెంట మనం చేపట్టి సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్ మీదుగా వెళ్లేలా ప్రణాళికలు వేయాలని అధికారులకు సూచించారు. మెదక్ ఎల్కతుర్తి జాతీయ రహదారికి ఇరువైపులా ఓపెన్ డ్రైన్లపై మూతలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే రోడ్డుకు ఇరువైపులా రెండు వరసల మొక్కలు నాటాలన్నారు. దివ్యాంగుల ఉపకరణాలను పంపిణీ చేయడానికి ప్రత్యేక క్యాంపులు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా కళాశాలల విద్యార్థులతో జూన్ రెండవ వారంలో సమావేశం నిర్వహించి కౌన్సిలింగ్ కల్పించాలని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పండ్లు, పువ్వులు, నిడనిచ్చే మొక్కలను ఈజిఎస్ ద్వారా ప్రజల భాగస్వామ్యంతో పెద్ద మొత్తంలో నాటాలన్నారు. దుబ్బాకలో న్యాక్ వారి సహకారంతో ప్రజలు విదేశాలలో కూడా ఉపాధి పొందేలా ప్లంబింగ్, ఎలక్ట్రిషన్, మేషన్, ట్విట్టర్ తదితర కోర్సులలో ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని □అన్నారు. హర్ ఘర్ సూర్య యోజన పథకం కింద దుద్దెడ గ్రామాన్ని తీసుకొని సోలార్ విద్యుత్ అందించాలని అన్నాడు. నిర్మాణం పూర్తయి పెండింగ్లో ఉన్న జిల్లాలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా లబ్ధిదారులకు అందించాలని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లను అందించాలన్నారు. లూజ్ విద్యుత్ లైన్లను సరిచేయాలని, జిల్లా వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో కొత్త ట్రాన్స్ఫార్మర్లను బిగించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిరంతరం తనిఖీ చేస్తూ క్వాలిఫై లేని డాక్టర్లను కలిగి ఉంది పర్మిషన్ లేని ఆసుపత్రులను సీజ్ చేసి కేసులో నమోదు చేయాలని, అన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ లో ప్రైస్ చార్ట్ పెట్టాలని అన్నారు. జిల్లాలో వచ్చే సంవత్సరం పదవ తరగతి పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించేలా విద్యాశాఖ అధికారులు ప్రణాళిక బద్ధంగా విద్యాభదన చేయాలని అన్నారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు అందరూ పై చదువులకు వెళ్లేలా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ ల ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని అన్నారు. మల్లన్న సాగర్ ఎఫెక్టెడ్ విలేజ్ తుక్కాపూర్ లో ఓహెచ్ఎస్ఆర్ నిర్మించి త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని అన్నారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి అందరికీ త్వరగా లోన్ సాంక్షన్ అయ్యేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి, ఎమ్మెల్సీలు అంజిరెడ్డి, మల్క కొమరయ్య, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరీమ అగ్రవాల్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముసరాంబాగ్ బ్రిడ్జ్ పనులను త్వరగా పూర్తి చేయాలి

: దూసరి శ్రీనివాస్ గౌడ్

అంబర్ పేట, మే, 16(సమయం న్యూస్): అంబర్ పేట ముసరాంబాగ్ బ్రిడ్జ్ పనులు నత్త నడకన నడుస్తున్నాయని తక్షణమే ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. గురువారం ముసరాంబాగ్ బ్రిడ్జి నిర్మాణం సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబర్ పేట నుండి దిల్సుఖ్ నగర్ వెళ్లే ప్రధాన రహదారి పైనా నిర్మిస్తున్న ముసరాంబాగ్ బ్రిడ్జ్ పనులు నత్త నడకన నడవడంతో ప్రజలకు ఎంతో ఇబ్బంది కలుగుతుందని దాదాపు మూడు కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తుందని వారు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో వరదలు వచ్చినప్పుడు ముసరాంబాగ్ వంతెన మునిగిపోయే ప్రమాదం ఉందని . ప్రజలకు ఇబ్బందులు కాకుండా పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు బ్రిడ్జిని అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్ పేట, మే,16(సమయం న్యూస్): అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ గోల్నాక క్యాంప్ కార్యాలయం లో 28 మంది లబ్ధిదారులకు దాదాపు 10 లక్షల 32 వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుంది అని నిరుపేదల కోసం అంబర్ పేట నియోజకవర్గం లో గోల్నాక పార్టీ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశాం అన్నారు.ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

* అకాల వర్షా లకు రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మే 16( సమయం న్యూస్) : ధాన్యం కొనుగోళ్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం రవాణాలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామంలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం, జొన్నల కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిర్వహణపై తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో అకాల వర్షాల దృష్ట్యా రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా, నాణ్యత కోల్పోకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తారుపాళాలు (టార్పాలిన్లు), గన్ని సంచులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు, ఐకెపి, శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దిష్ట మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, గన్ని సంచులు,టార్పాలిన్లు వంటి అవసరమైన సామగ్రిని ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. కేంద్రాలలో నిల్వ చేసిన ధాన్యాన్ని తక్షణమే రవాణా చేయాలని, రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ట్రాక్టర్లు, లారీల వినియోగానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తేమ శాతం కొంచెం ఎక్కువగా వున్నా ధాన్యాన్ని తీసుకోవాలని రైస్ మిల్లర్లకు ,డీలర్లకు సూచించారు. ధాన్యం కొనుగోలు అనంతరం రైతుల ఖాతాలలో నేరుగా డబ్బులు జమయ్యేలా ఆన్లైన్లో ఖాతా వివరాలు సమర్థవంతంగా నమోదు చేయాలని, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తడిసిపోకుండా ధాన్యాన్ని తక్షణమే తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రవాణా ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తుగా రవాణా ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. అదే కేంద్రంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జొన్నలకు ఏం.ఎస్.పి ద్వారా గిట్టుబాటు ధర రూ.3371 అందిస్తోందని, ఇది మార్కెట్లో రైతులకు వస్తున్న ధరతో పోలిస్తే రూ.1400 అధికమని తెలిపారు. ప్రతి ఎకరాకు 14 క్వింటాళ్ల మేరకు జొన్నలు కొనుగోలు చేస్తున్నందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్, పి.ఎ.సి.ఎస్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రతే ఆరోగ్యనికి భద్రత.. పద్మా వెంకటరెడ్డి

అంబర్ పేట, మే, 16(సమయం న్యూస్) : అంబర్ పేట నియోజకవర్గం బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ పద్మ వెంకటరెడ్డి డివిజన్ పరిధిలో సంబంధిత అధికారులతో పర్యటిస్తూ డెంగ్యూ దోమల నివారణ కార్యక్రమంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ వర్షపు నీటిని నిల్వ ఉంచకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ డిపార్ట్మెంట్ ఈ.ఎఫ్.ఏ రాఘవేందర్, ఫీవర్ హాస్పిటల్ గోవర్ధన్ రెడ్డి, ఏఎన్ఎం మెడికల్ ఆఫీసర్ నజిమా, సూపర్వైజర్ పద్మ, శాంతి మరియు బి.ఆర్.ఎస్ నాయకులు జె.బాలరాజ్, గోవింద్ అర్జున్, వెంకటరమణ, రమేష్, దీప్తి, లావణ్య, సంతోష్ రెడ్డి, మెగా సాయి మరియు బస్తివాసులు పాల్గొనడం జరిగింది.

# భూభారతితో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

: మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి..



కుంటాల మే16( సమయం న్యూస్) : రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ హాలులో శుక్రవారం నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో మంత్రి డి. అనసూయ (సీతక్క), సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, కలెక్టర్ అభిలాష అభినవ్, శాసన సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల భూసమస్యలు తొలగించేందుకు భూభారతి చట్టం ప్రభావవంతంగా అమలవుతుందన్నారు. రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. భూములకు సంబంధించి వాస్తవిక డేటాతో పత్రాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉండదన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్టు తెలిపారు. భూభారతి లో అప్పీల్ వ్యవస్థను క్రమబద్ధీకరించినట్లు పేర్కొన్నారు. భూ యజమానులకు భూ మ్యాపులను పట్టాదారు పాస్ బుక్ లో ముద్రించి అందించనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా భూ పరిమితుల గుర్తింపునకు రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే త్వరలో గ్రామ రెవెన్యూ అధికారులను నియమించనున్నట్టు వెల్లడించారు. అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు, సొంత ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నట్టు పేర్కొన్నారు. మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయించామని, మిగతా నాలుగు విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, భూమికి మించిన ఆస్తి మనిషికి లేదన్నారు. అంబేడ్కర్ జయంతి రోజున ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతులకు వరంగా నిలుస్తుందన్నారు. నిజమైన భూ యజమానులకు న్యాయం జరిగేలా చట్టం ఉందన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, రైతుల భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం కీలకం అన్నారు. పలు రాష్ట్రాల చట్టాలను అధ్యయనం చేసి, నిపుణుల సలహాలు తీసుకున్న తర్వాతనే ఈ చట్టాన్ని రూపొందించామన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఇప్పటికే అనేక దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించామని తెలిపారు. ఈ సందర్భంగా పరిష్కరించిన భూదరఖాస్తులకు సంబంధించి పత్రాలను మంత్రులు, అధికారులు పంపిణీ చేశారు. అలాగే కడెం మండలంలోని పునరావాసిత గ్రామాలైన రాంపూర్, మైసంపేట్ వాసులకు యాజమాన్య హక్కు పత్రాలు అందజేశారు. ఈ సదస్సులో ఎమ్మెల్యేలు పవర్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆనంద్ రావు పటేల్, భీమ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్లు, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# 50 శాతం సబ్సిడీతో రైతులకు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

* **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
* **స్థానిక ఎమ్మెల్యే తో కలిసి సబ్సిడీ పై పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



పెద్దపల్లి, మే 16:(సమయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం సబ్సిడీతో రైతులకు పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం పెద్దపల్లి బస్టాండ్ వద్ద ఉన్న గోడౌన్ లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతులకు సబ్సిడీ పై పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రైతులకు 50% రాయితీ పై పచ్చిరొట్ట విత్తనాలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాబోయే వానాకాలం పంట కోసం 51 సేల్స్ పాయింట్ వద్ద ఆన్ లైన్ ద్వారా విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మన పెద్దపల్లి జిల్లాలో 6 వేల క్వింటాల్లో జీలుగ , 600 క్వింటాళ్ల జనుము విత్తనాలు సబ్సిడీపై పంపిణీ కోసం కేటాయించడం జరిగిందని అన్నారు. జీలుగ 30 కేజీల బస్తా పై 7125 రూపాయల, జనుము 40 కేజీల బస్తా పై 6275 రూపాయల సబ్సిడీ ప్రభుత్వం అందిస్తుందని కలెక్టర్ తెలిపారు. పంట మార్పిడి లో భాగంగా పచ్చిరొట్ట ఎరువులను పెంచడం సేంద్రియ వ్యవసాయ వ్యవస్థలో ఒక ముఖ్యమైన భాగం అని నేల సారాన్ని పెంపొందించడంలోసహాయపడతాయని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, రైతులకు పచ్చి రొట్టె జీలుగు , జనుము విత్తనాలు సబ్సిడీ పై గతం కంటే పెద్ద ఎత్తున ముందస్తుగానే పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. వ్యవసాయ శాస్త్రజ్ఞులు పెద్ద ఎత్తున రైతులకు నేరుగా ఆధునిక సాగు పద్ధతుల పై అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. రైతులకు నాణ్యమైన పంట పండే విధంగా, భూముల సారం కోల్పోకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యల పై శాస్త్రజ్ఞులు గ్రామాలకు పంపే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.ప్రతి మండల కేంద్రంలో రైతులకు భూసారం కోల్పోకుండా తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ స్వరూప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నాయకునికి సన్మానం

* **జిన్నారం గ్రామస్తులు, శివాలయ కమిటీ సభ్యులు.**

జిన్నారం, మే 16, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన జిన్నారంలో గతంలో జరిగిన శివాలయ విగ్రహ ధ్వంసం, మదర్స పై దాడి కేసులో అరెస్ట్ అయిన 30 మందికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అరెస్ట్ అయిన వారందరినీ బయటకు తెచ్చే బాధ్యత నాదని ఎమ్మెల్సీ అంజిరెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం 30 మందిని బెయిల్ పైన బయటకు తీసుకురావడం జరిగింది. దీనికి కృతజ్ఞతగా జిన్నారం గ్రామస్తులు, శివాలయం కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారిని మర్యాదగా పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరూ తమకు చేసిన సహాయ సహకారాలకు గాను ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, హిందూ జాగరణ సమితి అధ్యక్షుడు ఆనంద్, బండి మహేందర్, రాజేందర్ రెడ్డి, మున్ని నర్సింలు, సుధాకర్, పనిభూషణ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి సంగమంలో భక్త జన సందోహం..
# పుష్కర స్నానాలాచరించిన భట్టి దంపతులు

కాళేశ్వరం: కాళేశ్వరం త్రివేణి సంఘంలో భక్తజన సందేహం కోలాహలంగా సాగింది. శుక్రవారం సరస్వతి పుష్కరాల సందర్భంగా ఘాట్లు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో పుష్కర స్నానాలకు సరస్వతి ఘాట్ చేరుకొని పుణ్యస్నానాలు ఆచరించారు. పుష్కర స్నానానికి ఎంతో పవిత్రత కలిగిన ఈ సందర్భాన్ని భక్తులు ఆధ్యాత్మికంగా జరుపుకున్నారు. భక్తుల రాకతో ఘాట్ల వద్ద ఆధ్యాత్మిక చైతన్యం కనిపించింది. అధికారులు భక్తులకు మార్గనిర్దేశనం చేస్తూ, పుష్కర స్నానంతో పాటు భక్తులు నదీ తీరాల్లో హారతులు సమర్పిస్తూ, దానం చేస్తూ తమ ఆధ్యాత్మికతను చాటుకున్నారు. సాయంత్రం కాళేశ్వరం చేరుకున్న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సరస్వతి పుష్కరాల సందర్భంగా త్రివేణి సంగమంలో కుటుంబ సభ్యులతో పుష్కర స్నానం ఆచరించిన భట్టి విక్రమార్క మల్లు దంపతులు. ఈ సందర్భంగా నదీమతల్లికి సారె చీర సమర్పించారు. సరస్వతి విగ్రహం వద్ద అలకించిన అలంకరణను, కాళేశ్వరం లోని టెంపుల్ లకు అమర్చిన విద్యుత్తు లైట్లు వీర జిల్లుతున్న రంగురంగుల వెల్తురును తిలకించారు. ఉపముఖ్యమంత్రి వెంట రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, గోదావరిఖని ఎమ్మెల్యే మక్కా సింగ్ ఠాగూర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావులు ఉన్నారు.

* **సరస్వతి పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లు పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు**

సరస్వతి పుష్కరాల నేపథ్యంలో పుష్కర ఘాట్ల వద్ద భక్తులకు అందుబాటులో ఉండే సదుపాయాలను, సేవలను సమీక్షించేందుకు మంత్రి శ్రీధర్ బాబు విస్తృతంగా పర్యటించారు. ఘాట్ల వద్ద ఏర్పాటు చేసిన స్టాళ్లు, భక్తులకు సరఫరా చేసే తాగునీరు, ఆరోగ్య సదుపాయాలు, భద్రత ఏర్పాట్లను సమీక్షించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రోజు రోజుకు భక్తుల రద్దీ పెరుగుతుందని అధికారు లు అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ



స్వచ్ఛత, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు.

* **భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగనివ్వద్దని కలెక్టర్ రాహుల్ శర్మ**

రెండవ రోజు సరస్వతి పుష్కరాల ఏర్పాట్లను పరిశీలనకు కాలినడకన తిరుగుతూ భక్తుల సౌకర్యాల ఏర్పాట్ల పై కలెక్టర్ ఆరా తీస్తూ స్టాళ్లు, టెంట్ సిట, సరస్వతి ఘాట్ వద్ద భక్తులను పుష్కర ఏర్పాట్లు, సౌకర్యాలు, మరుగుదొడ్లు, షవర్స్, ఘాట్స్ పరిశీలించి త్రివేణి సంగమం వద్ద భక్తులకు మంచినీటి సరఫరాకు చలివేంద్రం తక్షణమే ఏర్పాటు చేయాలని ఆర్ డబ్ల్యూ ఎస్ ఈ ఈ ని ఆదేశించారు. భక్తులతో మంచినీరు అందుతున్నదా? మరుగుదొడ్లు, స్నానాల షవర్స్ ఎలా ఉన్నాయంటూ భక్తులను అడిగి తెలుసుకున్నారు. త్రివేణి సంగమంలో భక్తులు స్నానాలకు వెళ్ళడానికి వెళ్ళు మార్గంలో పిండ ప్రదానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని దాని వల్ల భక్తులు వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నారని భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మార్గంలో ఎలాంటి పిండ ప్రదానం కార్యక్రమాలు నిర్వహించొద్దని సూచించారు. పిండ ప్రదానం కార్యక్రమాలు నిర్వాహణకు కేటాయించిన ప్రాంతంలో మాత్రమే పిండ ప్రదానాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పొలంలో నీటి కుంటల నిర్మాణాలతో వర్షపు నీటి సేకరణ

* **రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విస్తీర్ణాధికారి సంతోష్**

కంగ్టి, 16మే, (సమయం న్యూస్) : వర్షాకాలంలో కురిసిన ప్రతి నీటి బొట్టుని మనం మన పొలంలోనే నీటి కుంటలు, కందకాలు అనే నిర్మా ణాల ద్వారా దాచుకుంటే భవిష్యత్తులో ఆ నీటిని వివిధ రకాలుగా మనకు సమర్థవంతంగా వినియోగించుకోవడానికి అవకాశం ఉంది.అని వ్యవసాయ విస్తీర్ణాధికారి సంతోష్ తన క్లస్టర్ పరిధిలోని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా కంగ్టి మండల ప్రాంతాలలో రైతులు బోరు బావులు తవ్వి చాలా వరకు భూగర్భంలో నీళ్ళు లభించకపోవడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారు. ఇలా బోరు భావులపై ఆధారపడకుండ రైతులు తమ పొలంలో తట్టు ప్రాంతాల్లో అనుకూలమైన సైజుల్లో నీటి కుంటల నిర్మాణాన్ని నిర్మించుకుంటే వానాకాలంలో కురిసే ప్రతి వర్షపు చినుకును ఒడిసి పట్టుకొని మన పొలంలో ఇంకే విధముగా చేసుకుంటే భవిష్యత్తులో భూగర్భ జలం పెరగడంతో పాటు నీటి కుంటలో నిలువ ఉన్న నీటితో పంటకు నీరు అందించే అవకాశం ఉంటుంది. నిలువ ఉన్న నీటిలో చేపల పెంపకంతో అదనపు ఆదాయం కూడా ఆర్జించే అవకాశం కూడా ఉంది అని రైతులకు వివరించారు.



## డెంగ్యూ నివారణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

హైదరాబాద్, మే 16( సమయం న్యూస్) : జాతీయ డెంగ్యు దినోత్సవం సందర్భంగా బంజారాహిల్స్ డివిజన్ లో మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద మండల ప్రైమరీ హెల్త్ సెంటర్లో జిహెచ్ఎంసి ఎంటమాలజీ విభాగం, హెల్త్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డెంగ్యు నివారణ అవగాహన ర్యాలీలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ ర్యాలీలో పాల్గొని ప్రజలకు డెంగ్యుపై అవగాహన కల్పించారు. ఇంటి ఇంటికి వెళ్లి డెంగ్యు ముప్పు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఇంటి వద్ద నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి, వాటిని తొలగించాలని ప్రజలకు చెప్పారు. అదేవిధంగా ప్రతి ఇంటికీ డెంగ్యు నివారణ స్టికర్లు అంటించి, ప్రజల్లో చైతన్యం నింపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, డెంగ్యు నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలాన్నారు. మన ఇంట్లో, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అప్పుడే దోమలతో వచ్చే అన్ని వ్యాధులను నివారించగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మే 17.. ప్రపంచ రక్తపోటు దినోత్సవం

* **హైపర్‌టెన్షన్ గురించి ప్రజల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో ప్రతి సంవత్సరం మే 17న ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని జరుపుకుంటారు.**

అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారు తప్పకుండా పలు రకాల జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ముఖ్యంగా ఈ సమస్యతో బాధపడేవారు సులభంగా దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతుంటారు. అయితే ఈ వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే తప్పకుండా ముందుగానే శరీరంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా జీవనశైలిలో మార్పులు చేర్పులు చేసుకోవడం కూడా చాలా మంచింది లేకపోతే హైపర్‌టెన్షన్ సమస్య మరింత పెరిగి అనేక సమస్యలకు దారీ తీసే ఛాన్స్ ఉంది. అయితే ఈ అధిక రక్తపోటు సమస్యలతో బాధపడేవారు జీవనశైలిలో చేసుకోవాల్సిన మార్పులేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

**ఆరోగ్యకరమైన ఆహారం:**

రక్తపోటు సమస్యలతో బాధపడేవారు దీనిని నియంత్రణలో ఉంచుకోవడానికి ప్రతి రోజు కేవలం ఆరోగ్యకరమైన ఆహారాలు తీసుకోవాల్సి ఉంటుంది. రోజు తినే ఆహారాల్లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు తప్పకుండా ఉండేటట్లు చూసుకోవాల్సి ఉంటుంది. దీంతో పాటు సంతృప్త కొవ్వు, ప్రాసెస్ చేసిన ఆహారాలకు పూర్తిగా దూరంగా ఉండాల్సి ఉంటుంది.

* **సోడియం కలిగిన ఆహారాలకు దూరం:**

ఎక్కువ మోతాదులో సోడియం కలిగిన ఆహారాలు తీసుకోవడం వల్ల అనేక రకాల అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా శరీర బరువు పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. కాబట్టి తప్పకుండా సోడియం కలిగిన ఆహారాలకు దూరంగా ఉండడం మంచిది. ముఖ్యంగా అధిక రక్తపోటుతో బాధపడేవారు తప్పకుండా వీటికి దూరంగా ఉండాల్సి ఉంటుంది.

### అధిక రక్తపోటు సైలెంట్ లక్షణాలు

అధిక రక్తపోటు కొన్ని రకాల లక్షణాలను చూపిస్తుంది. కొంతమంది ఆ లక్షణాలేంటో కూడా తెలియవు. అందుకే వ్యాధి ముదిరాకే వైద్యులు వద్దకు వెళుతున్నారు. అతి తక్కువ మందికి మాత్రమే తెలిసిన హైబీపీ లక్షణాలు ఇవన్నీ.

1. తలనొప్పి: తరచుగా తలనొప్పి అధిక రక్తపోటు రావడానికి ప్రారంభ హెచ్చరిక అనుకోవాలి. ఈ తలనొప్పి సాధారణంగా తల రెండు వైపులా వస్తుంది.
2. మీ దృష్టితో సమస్యలు: దీర్ఘకాలికంగా అధిక రక్తపోటు ఉంటే కళ్ళలోని రక్త నాళాలు దెబ్బతింటాయి. దీనివల్ల అస్పష్టమైన దృష్టి, డబుల్ దృష్టి వంటి సమస్యలకు దారితీస్తుంది. అధిక రక్తపోటు రెటీనాకు నష్టం కలిగిస్తుంది, దీనిని రక్తపోటు రెటినోపతి అంటారు. చికిత్స చేయకపోతే, ఇది తీవ్రమైన దృష్టి సమస్యలను కలిగిస్తుంది.
3. ముక్కు బ్లీడింగ్: కొంతమంది వ్యక్తులలో తరచూ ముక్కు నుంచి రక్తం కారుతుంది. తరచూ ముక్క నుంచి రక్తం కారడం అనేది అధిక రక్తపోటు కారణమని చెప్పుకోవాలి. ముక్కులోని పలుచని రక్త నాళాలు చీలిపోయి, ఇలా తరచుగా నోస్ బ్లీడ్ అవుతుంది.
4. శ్వాస ఆడకపోవడం: అధిక రక్తపోటు మీ గుండెపై ఒత్తిడికి దారితీస్తుంది, ఎందుకంటే అధిక రక్తపోటు వల్ల గుండెకు రక్తం సరిగా పంప్ కాదు. ఇది శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని కలుగుజేస్తుంది. ఊపిరితిత్తులలో ద్రవం ఏర్పడటానికి దారితీస్తుంది. కొద్దిగా శ్రమించినా కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపిస్తుంది.
5. అలసట: తీవ్రమైన అలసట అధిక రక్తపోటుకు సంకేతం. రక్తపోటు రక్తాన్ని సమర్థవంతంగా పంప్ చేసేందుకు తీవ్రంగా గుండె కష్టపడాల్సి వస్తుంది. దీనివల్ల మెదడు, ఇతర ముఖ్యమైన అవయవాలకు ఆక్సిజన్, పోషక సరఫరాను తగ్గిస్తుంది.
6. క్రమరహిత హృదయ స్పందన: అరిథ్మియా అంటే గుండె కొట్టుకునే వేగంలో మార్పు రావడం. అరిథ్మియా కూడా హైబీపీ లక్షణాలే. అసాధారణ గుండె లయలకు రక్తపోటు పెరగడమే కారణం.



**డా. ఎం మనోజ్ రెడ్డి**
యుపిహెచ్‌సి ముషీరాబాద్ , భోలక్‌పూర్

**వ్యాయామం చేయాలి:**

హై బీపీ సమస్యతో బాధపడేవారు తప్పకుండా క్రమం తప్పకుండా వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది. ఈ సమస్యలతో బాధపడేవారు కానీసం 150 నుంచి 200 నిమిషాల పాటు వ్యాయామాలు చేయాల్సి ఉంటుంది.

**బరువును అదుపులో ఉంచుకోండి:**

అధిక రక్తపోటు సమస్యలతో బాధపడేవారు తప్పకుండా శరీర బరువును నియంత్రించుకోవాల్సి ఉంటుంది. ఈ సమస్యతో బాధపడేవారు బరువు పెరిగితే అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

**ఒత్తిడికి దూరంగా ఉండి:**

చాలా మందిలో ఒత్తిడి రోజు రోజుకు పెరుగుతోంది. ముఖ్యంగా అధిక రక్తపోటుతో బాధపడేవారు ఒత్తిడి బారిన పడితే అనేక సమస్యలు వచ్చే ఛాన్స్ ఉందని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

సమయం న్యూస్ ఎఫెక్ట్

# అవకతవకలపై విచారణ



సమయం న్యూస్ ఎఫెక్ట్, రైతుల పిర్యాదు తో అధికారుల తనిఖీలు.

తూనికలు, కొలతల జిల్లా ఇన్స్పెక్టర్ తనిఖీ

డిఆర్డిఓ పిడి జ్యోతి పరిశీలన

ఐకెపి ఎపిఎం, వివో లకు షోకాస్ నోటీసులు జారీ

జిన్నారం, మే 16, సమయం న్యూస్ : మండల కేంద్రమైన జిన్నారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో భారీ అవకతవకలు బయటపడ్డాయి. ఈ విషయమై సమయం న్యూస్ పత్రికలో ఓ వార్త ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనికి స్పందించిన అధికారులు శుక్రవారం జిన్నారంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద విచారణ చేపట్టారు. తూనికలు, కొలతలు జిల్లా ఇన్స్ పెక్టర్ అనిల్ కుమార్, డి ఆర్ డి ఓ పిడి జ్యోతి లు శుక్రవారం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రంలోని ఎలక్ట్రికల్ తూకం వేసే యంత్రాలను పరిశీలించగా ప్రతి 20 కిలోలకు 800 గ్రాముల చొప్పున తేడా వస్తుందని అధికారులు నిర్ధారించారు. తూకం విషయంలో



అవినీతికి పాల్పడ్డ వారిపై కేసు నమోదు చేసి తూకం చేసే యంత్రాలను సీజ్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇట్టి విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని అధికారులు తెలిపారు. కొనుగోలు కేంద్రాన్ని అధికారులు పరిశీలించడంతో అక్కడ జరుగుతున్న మోసాలపై అధికారులకు రైతులు మొరపెట్టుకున్నారు. ఐకెపి సిబ్బందిపై ,అధికారులపై అధికారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బంది పెడుతున్న ఐకెపి ఎపిఎం నరేందర్, వివోఏ మేదరి లత లకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నట్లు జ్యోతి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పుట్టి భాస్కర్, శ్రీశైలం, స్వామి,దుర్గయ్య, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో ఈ చేర్పించాలి

*** హెచ్ఎం ఎలీన్ రాణి**

రామచంద్రాపురం, మే 16,సమయం న్యూస్ : బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించే విధంగా తల్లిదండ్రులు ముందుకు రావాలని ఇందిరానగర్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎలీన్ రాణి సూచించారు. రామచంద్రాపురం మండలంలోని ఇందిరానగర్ లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయురాలు ఎలిన్ రాణి ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు విజయ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్ట్రీట్ లైట్ నిర్వహణ పై జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి

హైదరాబాద్, మే 16: వీధి దీపాల నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించేందుకు జీహెచ్ఎంసీ ప్రత్యేక దృష్టి సారించింది. గత నెల EESL ఏజెన్సీ అగ్రిమెంట్ ముగియడంతో మే 1వ తేదీ నుండి వీధి దీపాల నిర్వహణ జీహెచ్ఎంసీ నిర్వహిస్తుంది. అందులో భాగంగా నూతన అడిషనల్ కమిషనర్ నియామకం జరిగింది. జోన్ వారిగా స్ట్రీట్ లైట్లు, తదితర సామాగ్రి కొనుగోలుకు చర్యలు చేపట్టారు. రోజువారీగా సమీక్షలు నిర్వహించడం జరుగుతుంది. లైట్స్ బిగించడానికి 17 ఏజెన్సీలను మరో నెలల కొనసాగించడం జరుగుతుంది. వీధి లైట్ల పై వస్తున్న ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి రోజువారీగా సమీక్షలు నిర్వహించడం జరుగుతుంది. ఇప్పటి వరకు 9,000 ఫిర్యాదులు అందగా, 5,800 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. ఇప్పటి వరకు 50 శాతానికి పైగా ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. ఫిర్యాదు వచ్చిన 48 గంటల్లో పరిష్కరించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. మిగిలిన 3,200 ఫిర్యాదులను వారంలోగా పరిష్కరించేందుకు లక్ష్యంగా కలదు. ప్రజలందరూ తమ ఏరియాలలో వీధి దీపాల మస్యలను మైజీహెచ్ఎంసీ యాప్ ద్వారా తెలియజేయాలని సూచించారు.

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి శ్రీ గురు పీఠం ఆహ్వాన పత్రిక అందజేత!

*** గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జి, శివకుమార్ గౌడ్,!!**

శివంపేట్ మే 16 (సమయం న్యూస్) : శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో శ్రీ షిరిడి సాయిబాబ దేవాలయం మరియు శ్రీ దత్తాత్రేయ దేవాలయంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి రావలసిందిగా గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, ఆహ్వాన పత్రికను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసి శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రావలసిందిగా కోరారు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తప్పకుండా ప్రతిష్ట మహోత్సవానికి వస్తానని హామీ





ఇచ్చారని తెలిపారు. అనంతరం తాజా మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి నీ వారి నివాసంలో గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ మరియు గురు పీఠం సేవా సభ్యులు హనుమంతు, మరియు సాయికిరణ్ న్యాయవాదులు రాజేందర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మదన్ రెడ్డిని కలిశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. జూన్ 5వ తేదీన జరిగే శ్రీ షిరిడి సాయిబాబా మరియు దత్తాత్రేయ దేవాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి రావాల్సిందిగా తాజా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి కి అవ్వనా పత్రిక అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తాజా మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమానికి తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ గౌరవ సభ్యులు రాజా రమణ గౌడ్, సికింద్రా పూర్ మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి. తదితరులు ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం!

*** ఎంఈఓ బుచ్చ నాయక్!!**

శివంపేట్ మే 16 (సమయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారము 2022 నుండి 2027 వరకు ఉల్లాస్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుంది. అని మండల విద్యాధికారి బుచ్చా నాయక్ తెలిపారు. శివంపేట మండలంలోని వి ఏ ఓ, సిసికాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మరియు సిఆర్పీలు, ఏపీఎం తో కలిసి మండల విద్యాధికారి ఆధ్వర్యంలో సమావేశము ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూఉల్లాస్ యొక్క ముఖ్య ఉద్దేశం 15 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల మధ్య నిరక్షరాశులను గుర్తించి వారిని అక్షరాసులుగా తీర్చిదిద్దడమే ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశం అని అన్నారు. దీనికి సంబంధించిన విధి విధానాలు విలేజ్ ఆర్గనైజింగ్ అసిస్టెంట్ వారికి తెలియజేశారు.గుర్తించిన నిరక్షరాశులను వెంటనే ఉల్లాస్ యాప్ లో అప్లోడ్ చేయవలసిందిగా ఎంఈఓ బుచ్చనాయక్ తెలియజేశారు.

# కే. శే. మారోజు వీరన్న వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు!!

శివంపేట్ మే 16(సమయంన్యూస్) వందల సంవత్సరాలుగా పీడనకు గురైన తెలంగాణ విముక్తి కోసం, ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తెలంగాణ మహాసభ ను ఏర్పాటు చేసి మలిదశ తెలంగాణ ఉద్యమాన్ని ప్రారభించడమే కాకుండా ఏక కాలంలో తెలంగాణలో బహుజన రాజ్య స్థాపన కోసం దేశంలోనే అత్యున్నత, ఆదర్శవంతమైన పోరాటం చేసిన కామ్రేడ్ మారోజు వీరన్న 26 వ వర్ధంతి పురస్కరించుకొని బహుజన రాజ్య స్థాపన కోసం బీసీ, ఎస్సీ, ఎస్టీ, సమాజం చేయి చేయి కలిపి రాజకీయంగా ముందుకు సాగాల్సిన అవసరముంది అని హిందూ బీసీ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి, ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ అన్నారు. వీరన్నకు ఘనంగా నివాళులు అర్పించిన ఈ వర్ధంతి కార్యక్రమంలో హిందూ బిసి మహాసభ వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తుల సిద్దేశ్వర్ ఆజాద్ పటేల్, రాష్ట్ర అధ్యక్షుడు పర్వతం సతీష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఐనాపురం నారాయణ, రాష్ట్ర అంబేద్కర్ ఆజాతి అధ్యక్షులు కొంగరి నరహరి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల రామ్ నర్సయ్య, రాష్ట్ర కార్యదర్శి చింతల గారి వెంకట స్వామి, హిందూ బిసి రాష్ట్ర ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి నరసన్న, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# బోధన్‌లో అల్ప్రాజోలం పట్టివేత: ఐదుగురు అరెస్ట్

బోధన్ పట్టణం, మే 16, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లాలోని సాలుర మండల కేంద్రంలో భారీగా డ్రగ్స్ పట్టుబడిన సంఘటన కలకలం రేపుతోంది. జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య వెల్లడించిన వివరాల ప్రకారం, పోలీసులు దాడులు నిర్వహించి రెండున్నర కిలోల అల్ప్రోజోలం, రూ.2.50 లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో 5గురు నిందితులు అదుపులోకి తీసుకోబడ్డారు. శుక్రవారం బోధన్ పట్టణంలోని రూరల్ సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. గురువారం రాత్రి మహారాష్ట్ర నుండి నిజామాబాద్‌కు స్కోడా కారులో అక్రమంగా మాదకద్రవ్యాలు తరలిస్తున్నట్టు సమాచారం అందింది. వెంటనే స్పందించిన పోలీసులు కారును అదుపులోకి తీసుకొని, వెతికినపుడు అల్ప్రోజోలం కనిపించింది. మహారాష్ట్రకు చెందిన వ్యాపారి అమర్ సింగ్ దేశ్‌ముఖ్ ఈ మాదకద్రవ్యాన్ని తయారు చేసి, బస్వరాజ్ కరాడే, షబ్బీర్ అలీ, పుణెలోని పరమేశ్వర్ విజయ్ ల ద్వారా మల్లెపూల లక్ష్మణ్ గౌడ్‌కు సరఫరా చేస్తున్నట్టు సమాచారం. పోలీసులు వారి ఆధారంగా దాడులు చేసి అందరినీ అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం: 2.5 కిలోల అల్ప్రోజోలం విలువ రూ.25 లక్షలు, 8 మొబైల్ ఫోన్లు, రూ.2.50 లక్షల నగదు. నిందితులను రిమాండ్‌కు తరలించినట్టు సీపీ తెలిపారు. ఈ సమావేశంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, రూరల్ సీఐ విజయ్ బాబు, పట్టణ ఎస్‌హెచ్‌ఓ వెంకట్ నారాయణ, బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుక.. మన పత్రిక తెలుగు దినపత్రిక





## ఇసుక మాఫియా దారులను శిక్షించాలని సబ్ కలెక్టర్ కు, ఏసీపి కి, సీఐ కి వినతిపత్రం అందజేత

బోధన్ పట్టణం, మే 16, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలోని మంజీర నది పరివాహక ప్రాంతాలు ఖండ్గావ్, సిద్ధపూర్ గ్రామాల్లో జరుగుతున్న ఇసుక క్వారీ అక్రమాలపై స్థానికుల సమాచారం ఆధారంగా, టీ న్యూస్ మీడియా ప్రతినిధి తారచంద్ పరిశీలన చేసి కథనం రూపొందించారు. ఈ కథనం టీ న్యూస్ ద్వారా ప్రసారం కావడంతో సంబంధిత అధికారులు స్పందించి అక్రమ క్వారీలను తాత్కాలికంగా మూసివేయించారు. ఈ చర్యలను జీర్ణించుకోలేని కొంతమంది క్వారీ నిర్వాహకులు, టిప్పర్ యజమానులు, ప్రాంతీయ నాయకులు గురువారం తారచంద్ దిష్టిబొమ్మను దహనం చేసి, అతనిపై పోలీసుల వద్దకు తప్పుడు ఫిర్యాదు చేశారు. దీంతో బోధన్ పట్టణంలోని విలేకరులు ఐక్యంగా స్పందించారు. బోధన్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం వారు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతోకు, ఏసీపీ శ్రీనివాస్ లకు వినతి పత్రాన్ని అందజేశారు. వారు తమ వినతిలో మాట్లాడుతూ, విలేకరులపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. రచంద్‌పై చేసిన అసత్య ఆరోపణలు దురుద్దేశ్యపూరితమని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛను భంగపరిచే ప్రయత్నాలు తీవ్రంగా నిరసించబడాలని, బాధ్యులైన క్వారీ నిర్వాహకులు, టిప్పర్ యజమానులు, మరియు వారిని ప్రోత్సహించిన ఇతరులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన మీడియా స్వేచ్ఛపై దాడిగా అభివర్ణించబడుతోంది. జర్నలిస్టులు ప్రజల పక్షాన నిలబడి నిజాలను వెల్లడించాలన్న తాత్పర్యంతో ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## బోధన్‌లో ఇందిరమ్మ ఇండ్లు రెండవ దశపై సమీక్షా సమావేశం

* **సబ్ కలెక్టర్ ఆధ్వర్యంలో కీలక సూచనలు**

బోధన్ పట్టణం మే 16 సమయం న్యూస్ : బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ వికాస్ మహతో అధ్యక్షతన శుక్రవారం ఒక సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, డివిజనల్ ఇంజనీర్ (డి.ఇ.), మునిసిపాలిటీ అసిస్టెంట్ ఇంజనీర్లు (ఎ.ఇ.లు), అన్ని వార్డు అధికారులు హౌసింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు రెండవ దశ గృహనిర్మాణ పథకం అమలు పై కేంద్రితమైంది. పథకం వేగవంతంగా అమలు కావడానికి పలు సూచనలు జారీ చేశారు: సంబంధిత అధికారులు తమ పరిధిలోని లబ్ధిదారులతో మరియు కమిటీ సభ్యులతో తక్షణమే చర్చలు ప్రారంభించాలి. కేటాయించిన భూములపై పార్శిల్ మార్కింగ్‌ను ఆలస్యం చేయకుండా చేపట్టాలి. లబ్ధిదారులు తమ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం తక్షణమే ప్రారంభించేలా వారికి సలహాలు, మార్గదర్శకాలు అందించాలి. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల రెండవ దశ విజయవంతంగా అమలవడానికి అన్ని శాఖల మధ్య సమన్వయం, సకాలంలో చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమని స్పష్టంగా తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ఈ పథకం ద్వారా గృహనిర్మాణం కలుసుకునే ప్రతి లబ్ధిదారుడికి సత్వరంగా మద్దతు అందించాలని ఆయన సూచించారు.



## బోధన్‌లో మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

– **అనుమతులేని రవాణాపై చట్టపరమైన చర్యలు**

బోధన్ రూరల్, మే 16 సమయం న్యూస్ : ఇసుకను అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న మూడు ట్రాక్టర్లు బోధన్ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. సాలురా మండలంలోని మంజీరా నది ప్రాంతం నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా, ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి మాట్లాడుతూ, "అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం," అని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేసే వారిపై గట్టిగా వ్యవహరించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు చర్యలు ముమ్మరం చేయాలని, తద్వారా ప్రకృతి వనరుల సంరక్షణకు తోడ్పాటు అందించాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# మాన్సూన్ కు అందరూ సిద్ధంగా ఉండాలి

: **కమీషనర్ ఆర్.వి.కర్ణన్**

హైదరాబాద్, మే 16( సమయం న్యూస్) వర్షాకాలంలో నగర ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ పేర్కొన్నారు. శుక్రవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మాన్సూన్ కు సంబంధించిన ముందస్తు ఏర్పాట్ల పై జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు, జోనల్ కమిషనర్ లతో కమీషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... మాన్సూన్ సీజన్ లో నగర ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సమర్ధవంతమైన సేవలు అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ




సమావేశంలో డీసిల్టింగ్ పనుల పురోగతి, వాటర్ లాగిన్ పాయింట్లు, వర్షాలతో సంభవించే సంక్షోభ పరిస్థితుల పరిష్కారం పై చర్చించి పలు సూచనలు చేశారు. జోన్ వారిగా సమస్యల పరిష్కారాల పై సమీక్షించారు. నగరంలోని ప్రధాన నాలాలు, స్ట్రామ్ వాటర్ డ్రెయిన్ లను వేగవంతంగా పూర్తిగా శుభ్రం చేయాలని ఆదేశించారు. వాటర్ లాగిన్ పాయింట్ లకు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్, జీహెచ్ఎంసీ సమన్వయంతో పని చేయాలని సూచించారు. మాన్సూన్ ఎమర్జెన్సీ టీమ్స్ ను అవసరం మేరకు ఏర్పాటు చేయాలన్నారు. మొబైల్ రెస్పాన్స్ టీమ్ వాహనానికి జీహెచ్ఎంసీ లోగో తో సైనేజి బోర్డు పెట్టాలని, వారి ఫోన్ నెంబర్లను అన్ని పోలీస్ స్టేషన్ లో (ఎస్ హెచ్ ఓ) ఇవ్వాలని తెలిపారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్ శాఖ ల మధ్య సమన్వయం ఉండేలా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను మరింత బలోపేతం చేయాలన్నారు. ట్రాఫిక్ జాం లు, ప్రమాదాలు నివారించేందుకు ట్రాఫిక్ మేనేజ్మెంట్ ప్లాన్ ను ముందస్తుగా సిద్ధం చేయాలని సూచించారు. మాన్సూన్ సమయంలో సమస్యలకు వేగంగా పరిష్కరించేలా ఆయా అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. క్షేత్రస్థాయి లో పని చేయుచున్న డిప్యూటీ ఈ ఈ లు ఏ ఈ ఈ లు 24 గంటల పాటి అందుబాటులో ఉండాలని పోలీస్ కంట్రోల్ రూం వద్ద జి హెచ్ ఎం సి స్టాఫ్ షిఫ్ట్ సిస్టమ్ 24 గంటల పాటు పని చేసేందుకు సిద్ధం గా ఉండాలని ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో కలిసి కట్టుగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయం తో ముందుకు పోవాలన్నారు. మేజర్ సమస్యగా ఉన్న వాటర్ లాగింగ్ పాయింట్ పరిష్కారానికి పోలీస్ ఏసిపి, జోనల్ కమిషనర్ సంయుక్తంగా పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# పిల్లలమర్రిని సందర్శించిన మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు

* **పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు**

పిల్లల మర్రి మే16( సమయం న్యూస్): 7 శతాబ్దాలకు పైగా చరిత్ర ఉన్న పిల్లలమర్రిలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందడి చేశారు. హైదరాబాదులో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన ఓ బృందం శుక్రవారం పిల్లలమర్రిని సందర్శించారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులో బయలుదేరి సాయంత్రం 5 గంటలకు మహబూబ్ నగర్ కు చేరుకున్నారు. తెలంగాణ పండుగల విశిష్టత సంస్కృతిని ప్రతిబింబించేలా సాంప్రదాయ నృత్యాల మధ్య సుందరీమణుల బృందానికి స్వాగతం పలికారు. మొదట శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం మ్యూజియాన్ని సందర్శించారు. కాసేపు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. గిరిజన యువతుల బంజారా నృత్యం చేయగా, మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు వారితో జత కలిశారు. తర్వాత పిల్లలమర్రి మహావృక్షాన్ని వీక్షించారు. చెట్టు యొక్క చరిత్ర, మహావృక్షం పునరుజ్జీవనం గురించి అటవీ శాఖ అధికారి వారికి వివరించారు. నారాయణపేట, గద్వాల చేనేత వస్త్రాలు, హస్తకళలు, కళాకృతులు స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం మర్రి చెట్టు వద్ద గ్రూప్



ఫోటో దిగారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బండ్లకృష్ణ మోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పర్ణిక రెడ్డి, వీర్లపల్లి శంకర్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు

# జిల్లా లో ఇప్పటివరకు 52,478.400 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

* **రైతులకు రూ.121.75 లక్షలలు చెల్లింపు**

జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు. సంగారెడ్డి మే16(సమయం న్యూస్) : యాసంగి ధాన్యం సేకరణపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్ రాష్ట్రంలోని కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ.ఎస్.చౌహాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లాలో మొత్తం 218 కొనుగోలు కేంద్రాల ద్వారా 52,478.400 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామనీ, రైతుల ఖాతాల్లో రూ.121.75 లక్షల బిల్లులను జమ చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. టాబ్ ఎంట్రీలు పూర్తయ్యాయని, గన్నీ బ్యాగులు, ప్యాడీ



క్లీనర్లు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు సమృద్ధిగా లభ్యమవుతున్నాయని వెల్లడించారు. ధాన్యం రవాణాకు లారీలు, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి, హమాలీల ఏర్పాట్లన్నీ సక్రమంగా ఉన్నాయని పేర్కొన్నారు. అన్ని కేంద్రాల్లో పకడ్బందీ పర్యవేక్షణతో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా యాసంగి సీజన్లో 129.35 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించామని, ఇందులో 70.13 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 49.53 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ పూర్తయిందని చెప్పారు. గత మూడేళ్లతో పోల్చితే ఈసారి సేకరణ రెట్టింపు స్థాయిలో ఉందన్నారు. 202223లో 25.35 లక్షల మె.ట. ధాన్యం, 2023 24లో 32.93 లక్షల మె.ట. సేకరించగా, ఈసారి గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. మరో రెండు వారాల పాటు కొనుగోళ్లు కొనసాగుతాయని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడిపోకుండా ముందస్తు సూచనలు ఇవ్వాలని, ఇంటర్మీడియట్ గిడ్డంగులను గుర్తించాలని తెలిపారు. సన్నలకు బోనస్ చెల్లింపులు, సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి అంశాలను అధికారులు సమర్థంగా నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ మాధురి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, వ్యవసాయ అధికారి శివప్రసాద్, సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్, పీడీడీఆర్డీవో జ్యోతి తదితర అధికారులు పాల్గొన్నారు.

# బోధన్ బెలాల్ గ్రామంలో ఎక్సైజ్ అధికారుల సోదాలు

* **200 గ్రాముల ఆల్ప్రాజోలం స్వాధీనం**

బోధన్, మే 16, సమయం న్యూస్ : ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు, బోధన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని బెలాల్ గ్రామంలో ముస్తాబాద్ వీరాగౌడ్ ఇంటిలో శుక్రవారం విశ్వసనీయ సమాచారం ఆధారంగా సోదాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సుమారుగా 200 గ్రాముల నిషేధిత ఉత్ప్రేరకం ఆల్ప్రాజోలం ను అధికారులు స్వాధీనపరచుకున్నారు. ఈ ఆపరేషన్‌లో నిందితుడు అరెస్టు అయ్యాడు. స్వాధీనం చేసిన మందులు మరియు నిందితునిని తదుపరి చట్టపరమైన చర్యల కోసం బోధన్ ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు. ఈ సోదాలలో ఎస్ఐ పి. స్వప్న, నరసింహాచారి, బి. రామ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ రాజన్న, మరియు కానిస్టేబుల్స్ రామ్ బచ్చన్, గంగారాం, సాయి కుమార్ పాల్గొన్నారు. నిషేధిత ఔషధాల నిల్వలపై ఎక్సైజ్ శాఖ గట్టి చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు.





# నేడు మిస్‌వరల్డ్ స్పోర్ట్స్ ఫైనల్స్

**రామోజీ ఫిల్మ్‌సిటీ సందర్శనకు సుందరీమణులు**

ప్రపంచ సుందరి పోటీల్లో భాగంగా శనివారం హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ ఫైనల్స్ జరగనున్నాయి. పోటీల్లో స్పోర్ట్స్ ఫైనల్స్ కీలకమైన అంశాల్లో ఒకటిగా నిర్వాహకులు పేర్కొన్నారు. సాయంత్రం 4.30 గంటలకు అందాల భామలు రామోజీ ఫిల్మ్‌సిటీని సందర్శించనున్నారు. సుమారు మూడు గంటలపాటు తిలకించనున్నారు.

సమయం



# షుగర్ లెవెల్స్ కంట్రోల్ తప్పుతున్నాయా? ఈ ఆహారాలు తప్పక తినండి !

ఇటీవల అనేక మందిని వేధిస్తున్న సమస్యల్లో మధుమేహం ప్రధానంగా ఉంటోంది. ఆహారపు అలవాట్లు, జీవన శైలిలో మార్పులు, అధిక ఒత్తిడి వంటివి కూడా ఇందుకు కారణం అవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒక్కసారి వచ్చిందంటే డయాబెటిస్ పూర్తిగా నయం కాదు. కాబట్టి దానిని అదుపులో ఉంచుకోవడానికి రెగ్యులర్‌గా వ్యాయామాలు, ఆహార నియమాలు పాటించాల్సి ఉంటుంది. అయితే షుగర్ లెవెల్స్ పెరగకుండా ఉపయోగపడే ఆహారాలు కూడా ఉంటాయి. అలాంటి వాటిలో తప్పక తినాల్సిన వాటి గురించి తెలుసుకుందాం.

* పాలకూర : పాలకూరలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. గ్లూకోజ్ నియంత్రణలో ఇది కీ రోల్ పోషిస్తుంది. కాబట్టి డయాబెటిస్ రోగులు తప్పక తినాలంటున్నారు నిపుణులు. పైగా పాలకూరలోని పోషకాలు ఆహారంలోనిలోని గ్లూకోజ్‌ను రక్తంలో కలిసే సమయంలో ప్రభావితం చేయడం ద్వారా బ్లడ్‌లో షుగర్ లెవెల్స్ పెరగకుండా నిరోధిస్తాయి. అంతేకాకుండా ఇందులో పిండి పదార్థం లేకపోవడం, గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉండటం కారణంగా గ్లూకోజ్ లెవెల్స్ అదుపులో ఉంటాయి.
* టమాట : విటమిన్ సితోపాటు తక్కువ కేలరీలను కలిగి ఉండటంవల్ల టమాటాలు డయాబెటిస్ పేషెంట్లకు మేలు చేస్తాయి. అందుకే ఆహారంలో భాగంగా వీటిని తీసుకోవడం మంచిది. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. విటమిన్ ఎ ఉండటంవల్ల కంటి చూపు మెరుగువుతుంది. టమాటాల్లోని లైకోపీన్ సమ్మేళనం వల్ల మధుమేహంతోపాటు గుండె జబ్బులు, ప్రొస్టేట్ క్యాన్సర్ రిస్క్ తగ్గుతుంది.
* బ్రోకలీ : కార్బోహైడ్రేట్స్ పుష్కలంగా ఉండే కూరగాయల్లో బ్రోకలీ ఒకటి. షుగర్ లెవెల్స్‌ను కంట్రోల్ చేయడంలో అద్భుతంగా సహాయపడుతుంది. విటమిన్ ఎ, సి, కె లు ఉంటాయి కాబట్టి, ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతాయి. అంతేకాకుండా ఇందులోని ఫైబర్ జీర్ణక్రియను ప్రభావితం చేయడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా నిరోధిస్తుంది. బ్రోకలీలోని యాంటీ ఆక్సిడెంట్లు కూడా డయాబెటిస్, గుండె జబ్బుల రిస్క్‌ను తగ్గిస్తాయి. పైన పేర్కొన ఆహారాలతోపాటు ప్రతిరోజూ సమతుల్య ఆహారం తీసుకోవడం, అధిక చక్కెరలు, అధిక కేలరీలు ఉన్నవాటిని తగ్గించడం చేయాలి. శరీర తత్వాన్ని బట్టి కొందరికి కొన్ని ఆహారాలు పడకపోవచ్చు. కాబట్టి వైద్య నిపుణుల సలహాలు పాటించాలి.





## ఆయుర్వేదం ప్రకారం

# 5 ప్రమాదకరమైన ఆహార కలయికలు..?

ఆయుర్వేదం అనేది ఒక పురాతన భారతీయ సంపూర్ణ వైద్యం వ్యవస్థ. ఇది మనం తినే దానిపై మాత్రమే కాకుండా ఆహార కలయికలపై కూడా దృష్టి పెడుతుంది. ఆయుర్వేద సూత్రాల ప్రకారం.. కొన్ని ఆహార కలయికలు జీర్ణక్రియకు భంగం కలిగిస్తాయి. విషాన్ని (అమా) సృష్టిస్తాయి కాబట్టి వాటిని తినకూడదు. దీర్ఘకాలంలో ఇది శరీరంలో అసమతుల్యతకు, వ్యాధులకు కూడా దారితీస్తుంది. కాబట్టి ఆధునిక కాలంలో ఆరోగ్యంగా అనిపించే కొన్ని ఆహార కలయికలు, వాస్తవానికి మీ పేగు ఆరోగ్యం, శక్తిని దెబ్బతీస్తాయని ఆయుర్వేదం చెబుతోంది. కాగా ఆయుర్వేదం ప్రకారం.. మొత్తం శ్రేయస్సు కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ నివారించాల్సిన కొన్ని ఆహార కలయికలను ఇప్పుడు చూద్దాం..

**పండ్లతో పాలు..**

స్మూతీలు పండ్లు, పాలు లేదా పెరుగుతో తయారుచేసినవి ఈ రోజుల్లో బాగా ప్రాచుర్యం పొందాయి. అయితే పాలు, పండ్లను కలపకూడదని ఆయుర్వేదం హెచ్చరిస్తుంది. ఎందుకంటే, పాలు చల్లగా ఉన్నప్పటికీ, పండ్లు తీపిగా కొద్దిగా పుల్లగా ఉంటాయి (ఆమ్లంగా ఉంటాయి). ఈ కలయిక మీ జీర్ణక్రియను నెమ్మదిస్తుంది. ఉబ్బరం, సైనస్ రద్దీ, టాక్సిన్ పేరుకుపోవడానికి దారితీస్తుంది. కాలక్రమేణా ఈ కలయిక చర్మ సమస్యలు లేదా శ్వాసకోశ సమస్యలకు కూడా దారితీస్తుంది. స్మూతీలను కలిగి ఉండటానికి ఒక ఉపాయం ఏమిటంటే డైరీ పాలను బాదం పాలతో భర్తీ చేయండని నిపుణులు సూచిస్తున్నారు.

* **తేనెను వేడి నీటితో లేదా వేడి పాలతో కలిపి తినడం...**

తేనె, వేడి నీరు లేదా పాలు అన్నీ విడివిడిగా తీసుకోవడం మంచిదే అయినప్పటికీ, ఆయుర్వేదంలో వేడి నీరు లేదా వేడి పాలతో తేనె కలపడం పూర్తిగా నిషిద్ధం. కారణం ఏంటంటే..? తేనెను ఉడికించినప్పుడు లేదా దాని ఉష్ణోగ్రత పెరిగినప్పుడు అది విషంగా మారుతుందని ఆయుర్వేదం చెబుతుంది.

* **నెయ్యి - తేనె సమాన పరిమాణంలో కలపడం..**

ఆయుర్వేదంలో నెయ్యి తేనె రెండింటినీ ఔషధంగా పరిగణిస్తారు. కానీ వీటిని సమాన పరిమాణంలో కలిపినప్పుడు అవి విషపూరిత ప్రతిచర్యను సృష్టిస్తాయి. తేనె వేడి చేసే గుణాన్ని కలిగి ఉంటుంది. నెయ్యి చల్లబరుస్తుంది. వాటి సమతుల్యతను జాగ్రత్తగా నిర్వహించాలి. ఈ కలయికను తీసుకుంటే జీవక్రియకు భంగం కలిగిస్తుంది. దీనికి విరుద్ధంగా నెయ్యి తేనెను అసమాన పరిమాణంలో కలిపి తీసుకోవడం మంచిదిగా పరిగణిస్తుంది. అనేక ఆయుర్వేద సూత్రీకరణలలో కూడా వీటిని ఇలా ఉపయోగిస్తారు.

* **పాలతో చికెన్ లేదా చేప....**

పాలు, కోడి మాంసం చేపలు అన్నీ పోషకమైన ఆహారాలుగా పరిగణిస్తారు. కానీ వాటిని కలిపి తినకూడదు. ఎందుకంటే పాలు సహజంగా చల్లగా ఉంటాయి. కోడి మాంసం, చేపలు ఉప్పును కలిపి వేడి చేస్తాయి. కాబట్టి ఈ కలయిక కలిసి తిన్నప్పుడు జీర్ణక్రియకు అంతరాయం కలిగిస్తుంది. శరీరంలో విషాన్ని సృష్టిస్తుంది. కాలక్రమేణా ఈ కలయిక ఆయుర్వేదం ప్రకారం కాలక్రమేణా తామర లేదా సోరియాసిస్ వంటి చర్మ పరిస్థితులకు దారితీస్తుంది. ఈ శక్తుల ఘర్షణ జీర్ణవ్యవస్థను గందరగోళానికి గురి చేస్తుంది. తద్వారా జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. కాగా వీటిని కలిపి తినకుండా ఉండండి.

* **నీటితో పండ్లు...**

ఆయుర్వేదం ప్రకారం.. పండ్లు తినడానికి అనువైన సమయం ఉదయం ఖాళీ కడుపుతో, భోజనానికి కనీసం 30 నిమిషాల ముందు లేదా తర్వాత తీసుకోండి. ఎందుకంటే పండ్లు త్వరగా జీర్ణమవుతాయి. అయితే ఇతర ఆహారాలు (ముఖ్యంగా ధాన్యాలు, ప్రోటీన్లు లేదా పాల ఉత్పత్తులు) ఎక్కువ సమయం తీసుకుంటాయి. వాటిని కలపడం వల్ల పండ్లు కడుపులో కిణ్వ ప్రక్రియకు కారణమవుతాయి. దీని వల్ల గ్యాస్, ఉబ్బరం లేదా అజీర్ణం ఏర్పడుతుంది. ఇది విషాన్ని సృష్టిస్తుంది. పోషకాల శోషణకు ఆటంకం కలిగిస్తుందని నిపుణులు వెల్లడిస్తున్నారు.

## ఈ సీక్రెట్స్ ఫాలో అయితే చాలు..

# మీ వయసెంతో ఎవరూ చెప్పలేరు !

**వయసు మీదపడే కొద్దీ శరీరంలో మార్పులు రావడం సహజం. కానీ ఇటీవల చాలా మంది చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలకు సంబంధించిన శారీరక లక్షణాలను ఎదుర్కొంటున్నారు. 40 ఏండ్లలోపే ముఖంపై ముడతలు, నుదుటిపై గీతలు, జుట్టు రాలడం, బట్టతల రావడం, పొట్ట పెరగడం వంటి సమస్యలతో ఇబ్బందిగా ఫీలవుతున్నారు. ఇలా జరగకూడదంటే ఏం చేయాలి? వృద్ధాప్యాన్ని దూరం చేసే యాంటీ ఏజింగ్ సీక్రెట్స్ ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.**



**ఆహార నియమాలు**

సాధారణంగా ఉన్న వయసుకంటే ఎక్కువ ఏజ్ వ్యక్తుల్లా శారీరక మార్పులు సంభవించడానికి ఆహారపు అలవాట్లు కూడా కారణం అవుతుంటాయని నిపుణులు అంటున్నారు. హెల్తీ ఫుడ్స్ కాకుండా జంక్ ఫుడ్స్, ఆయిలీ ఫుడ్స్, ప్యాకేజ్డ్ ఫుడ్స్ వంటివి ఎక్కువగా తినేవారిలో యవ్వన ఛాయలు త్వరగా కనుమరుగవుతాయి. అలా జరగకూడదంటే పోషకాలతో కూడిన సమతుల్య ఆహార నియమాలు(A balanced diet) పాటించాలి. యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కాబట్టి తాజా కూరగాయలు, గింజలు, బెర్రీలు, ఆకు కూరలు, లీన్ ప్రొటీన్లు, చేపలు, పరిమిత స్థాయిలో మాంసాహారం వంటివి ఆహారంలో భాగం చేసుకోవాలి. వీటిలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి కాబట్టి వయసుకంటే ముందే వృద్ధాప్య ఛాయలు రాకుండా అడ్డుకుంటాయి. అధిక చక్కెరలు కలిగిన ప్రాసెస్డ్ ఫుడ్స్, జంక్ ఫుడ్స్ నివారించాలి.

**నీళ్లు ఎక్కువగా తాగాలి**

వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడానికి గల కారణాల్లో నీరు తక్కువ తాగడం కూడా ఒకటి. కొందరు కేవలం తిన్నప్పుడు మాత్రమే తాగుతుంటారు. ఇది ప్రమాదకరం. శరీరంలో నీటిశాతం తగ్గడంవల్ల డ్రైగా మారుతుంది. విష పదార్థాలు బయటకు పంపడంలో నీరు చాలా ముఖ్యం. తక్కువ నీరు తాగడంవల్ల శరీరంలో జీవక్రియలు నెమ్మదిస్తాయంటున్నారు నిపుణులు. దీంతో తక్కువ ఏజ్‌లో వృద్ధాప్యాన్ని సూచించేలా శరీర ఆకృతి మారవచ్చు. అలా జరగకూడదంటే ప్రతిరోజూ శరీరానికి సరిపడా నీళ్లు తాగాలి. 8 నుంచి 10 గ్లాసులు తాగడం ఆరోగ్యదాయకమని నిపుణులు సూచిస్తున్నారు.

**ఫిజికల్ యాక్టివిటీస్**

ఎంత పోషకాహారం తీసుకున్నా, ఎన్ని బ్యూటీ టిప్స్ పాటించినా శారీరక శ్రమ లేకపోతే క్రమంగా వృద్ధాప్య ఛాయలకు దారితీస్తుంది. దీంతో శరీరంలో ప్రతికూల మార్పులు సంభవిస్తుంటాయి. తగిన ఆహార నియమాలు పాటిస్తూ, రోజూ వ్యాయామాలు లేదా తిన్న ఆహారాన్ని బర్న్ చేయగలిగే విధంగా ఏదో ఒక శారీరక శ్రమ కలిగి ఉండటంవల్ల బాడీలో వృద్ధాప్య ఛాయలకు సంబంధించిన మార్పులు రాకుండా ఉంటాయి. ఎక్కువ కాలం యవ్వనంగా కనిపిస్తారు. పైగా వాకింగ్, జాగింగ్, ఏరోబిక్స్ ఇలా ఎక్సైర్ సైజ్‌లు ఏవైనా సరే శరీరంలో రక్త ప్రసరణను మెరుగు పరుస్తాయి. స్ట్రెస్ హార్మోన్లు తగ్గితాయి.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం



# సినిమా

## లేబుల్ చెక్ చేస్తున్న



పవర్‌స్టార్‌పవన్ కల్యాణ్ మాజీ భార్య, నటి రేణూ దేశాయ్ సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటుంది. ముఖ్యంగా సామాజిక, మహిళా భద్రత, మూగజీవాల విషయాలపై ఆమె వెంటనే రియాక్ట్‌అవుతుంది. అలాగే దేశ భద్రతకి సంబంధించిన అంశాలపై కూడా అప్పుడప్పుడూ తన అభిప్రాయాలు పంచుకుంటూ ఉంటుంది. ఇక తాజాగా రేణూ ఇన్‌స్టాలో పెట్టిన ఓ పోస్ట్ వైరల్ అవుతోంది. ఇందులో దేశం పట్ల బాధ్యత ఉన్న ప్రతి ఒక్కరూ ఇలా చేయాలంటూ ఓ సలహాచ్చింది. మన దేశం, మన కుటుంబ భద్రత గురించి మీరు నిజంగా శ్రద్ధ వహిస్తే.. చైనాలో తయారైన చిన్న వస్తువులను కొనడం మానేయాలని సూచించింది. 'నేను కూడా ఇప్పటివరకూ చైనాలో తయారైన చాలా వస్తువుల్ని కొన్నాను. కానీ ఇక నుంచి ప్రతి లేబుల్‌ని చెక్ చేసి చైనాలో తయారైంది అయితే కొనడం మానేయ డానికి ట్రై చేస్తున్నా. ఇక ముందు కూడా అలానే చేస్తాను. ఇది చాలా పెద్ద పనే.. కానీ ఎక్కడో ఒకచోట మొదలు కావాలి. సో మీరు కొనే ప్రతి వస్తువు ఎక్కడ తయారవుతుందనే లేబుల్‌ని కచ్చితం గా చదవండి. మన దేశాన్ని మనమే సపోర్ట్ చేయకపోతే ఎవరు చేస్తారు.. ఈ పోస్ట్‌ని మీ ఫ్రెండ్స్, ఫ్యామిలీ అందరికీ షేర్ చేయండి.. అందరూ చర్చించం డి.. ఆ పిచ్చి పిచ్చి రియాలిటీ టీవీ షోలు చూడటం మానేసి మన దేశం గురించి మాట్లాడుకోవడం మొద లుపెడదాం. జై హింద్' అంటూ ఈ పోస్ట్‌కి క్యాప్షన్ ఇచ్చింది.

## యుద్ధం మొదలైంది



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా నటిస్తున్న చిత్రం హరిహర వీరమల్లు. పీరియాడికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ మూవీని జ్యోతికృష్ణ, క్రిష్ తెరకెక్కిస్తున్నారు. ఏఎం రత్నం నిర్మిస్తోన్న ఈసినిమాలో నిధి అగర్వాల్ ఫిమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ, బాబీ డియోల్ కీలక పాత్రలు పోషిస్తు న్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి ఈ చిత్రానికి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ సినిమా.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. అయితే లేటెస్టుగా ఈ మూవీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేశారు మేకర్స్. 'హరిహర వీరమల్లు' జూన్ 12 ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురా బోతున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ధర్మం కోసం యుద్ధం మొదలైందంటూ క్యాప్షన్ ఇచ్చారు. ఇందులో పవన్ కత్తి పట్టుకుని సీరియస్ గా చూస్తున్న మాస్ లుక్ ఆకట్టు కుంటోంది.

## 'శుభం' సక్సెస్ మీట్

'శుభం'తో తొలి ప్రయత్నంలోనే నిర్మాతగానూ



ప్రేక్షకులను మెప్పించారు సమంత. వర్ధమాన నటీనటులతో దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈ నెల 9న విడుదలైన సంగతి తెలిసిందే. హైదరాబాద్‌లో శుక్రవారం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో చిత్ర బృందం సందడి చేసింది. సంబంధిత ఫొటోలు..







## గోవా బ్యూటీకి చాన్స్ మిస్



దేవదాసు మూవీలో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన గోవా బ్యూటీ ఇలియానా. ఫస్ట్ మూవీతోనే యూత్ ను కట్టపడేసిందీ అమ్మడు. చాలా కాలం పాటు తెలుగులో స్టార్ హీరోయిన్‌గా టాప్ హీరోలతో నటించిన ఆమె, ఆ తర్వాత బాలీవుడ్ వైపు అడుగులు వేసింది. బాలీవుడ్‌కు వెళ్లాక అక్కడ అవకాశాలు బాగానే వస్తున్న టైంలో ఎవరితోనో ప్రేమలో పడింది. ఆ ప్రేమ బ్రేకప్ కావడంతో ఆమె కొన్నాళ్లపాటు సినిమాలకు పూర్తిగా దూరమైంది. తర్వాత రీఎంట్రీ ఇచ్చి తెలుగులో కొన్ని సినిమాలు చేసినా, ఆశించిన స్థాయిలో సక్సెస్ రాలేదు. ఈ నేపథ్యంలో బాలీవు డ్‌లోనే బాగా స్థిరపడే ప్రయత్నం చేసింది. ఆ తర్వాత ఏమనుకుందో ఏమో, వివాహం చేసుకుని ఒక బాబుకు జన్మనిచ్చింది. అలాగే ఆమె మరోసారి తల్లికాబోతున్నట్టు ప్రకటించింది. ఈ కారణంగానే రైడ్ సీక్వెల్ లో చాన్స్ మిస్సయిందీ అమ్మడు. ఆమె 'రైడ్' అనే సినిమాలో మాలినీ పట్నాయక్ అనే పాత్రలో నటించింది. 2018లో రిలీజైన ఈ సినిమాకు 2025లో సీక్వెల్ వచ్చింది. ఆమె తల్లి కాబోతున్న కారణంగా, ఆమె స్థానంలో వాణీ కపూర్‌ను తీసుకోవాల్సి వచ్చిం దంటున్నారు దర్శకుడు రాజ్‌కుమార్ గుప్తా. పాపం రాక రాక వచ్చిన చాన్సు అలా మిస్సయిందీ ఇల్లీ.

## డ్రీమ్ గర్ల్!

కంచె సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన భామ ప్రగ్యా జైస్వాల్. అందం, అభినయంతో ఆఫర్ల ను సంపాదించుకుంటోంది. తాజాగా ఈ అమ్మడు బాలయ్య సరసన డాకూ మహరాజ్ సినిమాలో నటించింది. ఈ సినిమా హిట్ అయింది. నిత్యం సోషల్ మీడియాలోఉంటోందీ బ్యూటీ. తన ఫొటో షూట్లను షేర్ చేస్తూ అభిమానులను ఖుషీ చేస్తోందీ అమ్మడు. అలా ప్రతి రోజు వెరైటీ డ్రెసెస్‌తో కుర్రకా రును మెస్మరైజ్ చేస్తోంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది. తాజాగా ప్రగ్యా తన ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. వాటికి 'రీసెంట్ ఆల్బమ్' అనే క్యాప్షన్ జోడించింది. దీంతో ఈ పోస్ట్ కాస్తా నెట్టింట వైరల్‌గా మారింది. ఇక వాటిని చూసిన నెటిజన్లు డ్రీమ్ గర్ల్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.

## అప్పుడు స్టేడియంలో నా పేరు చూసుకుంటే..

# భావోద్వేగానికి గురైన రోహిత్ శర్మ

ముంబయి క్రికెట్ అసోసియేషన్ నుంచి టీమ్‌ఇండియా స్టార్ ఆటగాడు రోహిత్ శర్మకు అరుదైన గౌరవం దక్కింది. వాంఖడే క్రికెట్ స్టేడియంలోని ఓ స్టాండ్‌కు రోహిత్ శర్మ పేరు పెట్టారు. ఆ స్టాండ్‌ను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి రోహిత్ తల్లిదండ్రులు, సతీమణి రితిక హాజరయ్యారు. ఈ సందర్భంగా హిట్‌మ్యాన్ మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యాడు. ఆ స్టేడియంతో తనకున్న జ్ఞాపకాలను పంచుకున్నాడు. భవిష్యత్‌లో వన్డే ఫార్మాట్‌లో టీమ్‌ఇండియా తరఫున వాంఖడే స్టేడియంలో ఆడాలనుందని రోహిత్ పేర్కొన్నాడు. ''ఇక్కడికి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా మలిచిన వారందరికీ నా కృతజ్ఞతలు. ఇలా స్టాండ్‌కు నా పేరు



పెడతారని నేనెప్పుడూ ఊహించలేదు. చిన్నప్పుడు ముంబయి తరఫున, టీమ్‌ఇండియా తరఫున ఆడాలని కోరుకున్నప్పుడు.. ఎప్పుడూ వీటి గురించి ఆలోచించలేదు. ఏ ఆటగాడికైనా ఉత్తమ ప్రదర్శన ఇవ్వాలని, దేశానికి సేవ చేయాలని ఉంటుంది. ఈ క్రమంలో ఎన్నో మైలురాళ్లు సాధిస్తాం. అయితే.. వాటన్నింటి కంటే ఇది ఎంతో ప్రత్యేకం. వాంఖడే గొప్ప స్టేడియం. దీనితో నాకు ఎన్నో గొప్ప జ్ఞాపకాలు ఉన్నాయి. గొప్ప ఆటగాళ్లు, రాజకీయ నేతల మధ్యలో నా పేరు ఉండటాన్ని నేను మాటల్లో చెప్పలేను. ఇందుకు ముంబయి క్రికెట్ సంఘానికి కృతజ్ఞతలు. నేను రెండు ఫార్మాట్ల నుంచి రిటైర్ అయ్యాను. ఇప్పటికీ ఇంకో ఫార్మాట్లో ఆడుతున్నాను. ఇక్కడికి 21న దిల్లీ క్యాపిటల్స్‌తో ముంబయి తరఫున ఆడేందుకు వస్తున్నాను. అప్పుడు నాకు ప్రత్యేక అనుభూతి దక్కుతుంది'' ''ఇక్కడ ఏ జట్టుతోనైనా టీమ్‌ఇండియా తరఫున ఆడటం నాకు మరింత ప్రత్యేకంగా నిలవనుంది.

## కోహ్లీ టెస్టు రిటైర్మెంట్ వెనక కారణం అదేనా..?

టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఇటీవల టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి క్రీడాభిమానులను షాక్‌కు గురిచేసిన విషయం తెలిసిందే. టెస్టుల్లో టీమ్‌ఇండియాకు ఎన్నో చిరస్మరణీయ విజయాలు అందించిన విరాట్.. సుదీర్ఘ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికాడు. అయితే అతడి రిటైర్మెంట్ నిర్ణయం వెనక కారణాలు ఇవేనంటూ పలు మీడియాల్లో కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. టెస్టుల్లో తిరిగి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తామని కోహ్లీకి బీసీసీఐ హామీ ఇచ్చిందని.. అలా జరగకపోవడంతోనే అతడు ఆటకు వీడ్కోలు పలికినట్లు వార్తలు వస్తున్నాయి. ఆ కథనాల ప్రకారం.. కోహ్లీకి మరోసారి సారథ్య బాధ్యతలు అప్పగిస్తారని బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ సమయంలోనే ప్రతిపాదనలు వచ్చినట్లు సమాచారం. ఆ



సిరీస్‌లో టీమ్‌ఇండియా 31తో ఓడిపోయిన అనంతరం.. కెప్టెన్సీ విషయంలో బీసీసీఐ యూటర్న్ తీసుకున్నట్లు.. యువ ఆటగాళ్లకు ఆ బాధ్యతలను అప్పగించే ప్రక్రియను ప్రారంభించినట్లు ఆ కథనాల్లో పేర్కొన్నారు. మరోసారి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగిస్తారన్న ఆశతోనే కోహ్లీ.. దిల్లీ తరఫున రంజీ మ్యాచ్ ఆడాడని చెబుతున్నారు. అడిలైడ్ టెస్టు తర్వాత కెప్టెన్సీ విషయంలో అతడికి హింట్ ఇచ్చారని.. ఆ తర్వాత పరిస్థితులు మారిపోయాయని అతడి సన్నిహితులు చెప్పినట్లు ఆయా కథనాల్లో రాసుకొచ్చారు.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.